
# నక్షత్ర స్వరూప శాంతి, హోమ నైవేద్య దక్షిణాది వివరణ పథకము

| నక్షత్రములు | లింగములు | రాసులు | మహా దశలు | సవ్య/ అపసవ్యం | నక్షత్రాధిపతులు | గుర్తులు | నక్షత్ర శాంతికి స్నానద్రవ్యాలు | హోమద్రవ్యాలు | దక్షిణలు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| అశ్వి | పు | మేషం 4 | కేతు | సవ్య | అశ్విని | గుఱ్ఱపు ముఖం 3 | తేనె నాగగన్నేరు, మల్లి, అశ్వగంధ | పాలుగల చెట్ల సమిథలు | గుఱ్ఱము |
| భరణి | స్త్రీ | మేషం 4 | శుక్ర | సవ్య | యమ | యోని 3 | దేవదారువస పసుపు | తేనె కలిపిన నువ్వులు | ధేనువు |
| కృత్తిక | స్త్రీ | మే 1; వృ 3 | రవి | సవ్య | అగ్ని | మంగలి కత్తి 6 | మర్రి రావి దిరిశన ఆకులు నువ్వులు | ఆవునెయ్యి | బంగారము |
| రోహిణి | స్త్రీ | వృ 4 | చంద్ర | అప | బ్రహ్మ | రథము 5 | నవధాన్యములు | నవధాన్యములు | నవధాన్యములు |
| మృగ | నపు | వృ 2; మి 4 | కు | అప | చంద్ర | మృగము తల 3 | నవరత్నములు | పాయసము | పాలిచ్చే ఆవు |
| ఆర్ద్ర | స్త్రీ | మిథునం 4 | రాహు | అప | శివ | పగడాకారము 1 | మంగళగురు (గంధ) తెల్లగరిక కాడ | తేనె | ఎద్దు |
| పున | పు | మి 3; క 1 | గురు | సవ్య | అదితి | నావ ఆకారము 5 | గోశాలలోని మన్ను | బియ్యము | శుభ్రవస్త్రము |
| పుష్య | పు | క 4 | శని | సవ్య | బృహ | పువ్వు 3 | ఔషధులు (మూలికలు)పంచగవ్యములు | పాయసము | బంగారు, నెయ్యి |
| ఆశ్రే | స్త్రీ | క 4 | బుధ | సవ్య | సర్ప | సర్పము 6 | పుట్టమన్ను | ఔషధులు | బంగారుకొమ్ములతో ఎద్దు |
| మఘ | స్త్రీ | సింహ 4 | కేతు | అప | పితృ | పల్లకి 5 | నువ్వులు, దేవ నిర్మాల్యము | నువ్వులు బియ్యం | నువ్వులు |
| పుబ్బ | స్త్రీ | సింహ 4 | శుక్ర | అప | భగుఁడు | | శ్యాద్వలము పచ్చగడ్డి, ఉప్పు, నెయ్యి | కొఱ్ఱలు | అష్టగంములు |
| ఉత్తర | స్త్రీ | సింహ 1, క 3 | రవి | అప | అర్యముఁడు | మంచపు కోళ్ళు 4 | కొఱ్ఱలు, ప్రియంగువు | | బంగారము |
| హ | పు | క 4 | చంద్ర | సవ్య | రవి | అఱచేయి 5 | కొండమీదనున్న సరస్సులోని మన్ను | పెరుగు | బంగారము ఏనుగు |
| చిత్త | స్త్రీ | క 2; తు 2 | కుజ | సవ్య | ఇంద్ర | ముత్యం 1 | దేవనిర్మాల్యము | పాయసము | ఎద్దు |
| స్వాతి | స్త్రీ | తుల 4 | రాహు | సవ్య | వాయువు | మాణిక్యం 1 | నీటిలోని పూవులు తామరపూవు మొ॥ | నేతితోకూడిన అక్షతలు | చిమ్మరము |
| విశాఖ | స్త్రీ | తుల 3; వృ 1 | గురు | అప | ఇంద్రాగ్నులు | కుమ్మరసారె 5 | రౌద్రము (రుద్రజడ) చందనము | యావకము | ఎద్దు |
| అనూ | పు | వృ 4 | శని | అప | మిత్రుడు | కామవలె 3, గొడు | నదికి రెండువైపులనున్న మన్ను | అలచందలు(బొబ్బర్లు) | వస్త్రములు |
| జ్యేష్ఠ | స్త్రీ | వృ 4 | బుధ | అప | దేవేంద్రుడు | గొడుగు 6 | బంగారము | శనగలు | బంగారము |
| మూల | నపు | ధన 4 | కేతు | సవ్య | రాక్షసుడు | అంకుశము 6 | అన్ని రకముల దుంపలు | ఔషధులు | దుంపలు, పండ్లు |
| పూ.షా | స్త్రీ | ధన 4 | శుక్ర | సవ్య | గంగ | విరిగిన మంచం | ముత్యాలు | శాలి అనగా తెల్లధాన్యము | పెరుగు కుండలు |
| ఉ.షా | స్త్రీ | ధన 1; మ3 | రవి | సవ్య | విశ్వేదేవులు | కోళ్ళు 4 | మంచిగంధము, చెంగల్వకోష్టు,వట్టివేళ్ళు | పాలు పాయసము | బండి మేక |
| అభి | పు | మ 4 | చంద్ర | అప | విష్ణు | వేణునాదము 3 | నదీ సంగమ జలము | మణులు బియ్యం కలిపి | అన్నము |
| శ్రవ | స్త్రీ | మ 2; కుం 2 | కుజ | అప | అష్టవసులు | మద్దెల 4 | | మర్రి మేడి పండ్లు | బండి |
| ధ | నపు | కుం 4 | రాహు | అప | వరుణ | పట్టణ ప్రకారము | నదులలో దిగుడుబావులలో నీరు | నీళ్ళు పువ్వులు అక్షతలు | చందనపు కర్ర |
| శత | | | | | | 100 | శ్రీవాసకము అనగా సరళదేవదారు | నెయ్యి తేనె పెరుగు కుంకుమపువ్వు | మేక |
| పూ | పు | కుం 3; మీ1 | గురు | సవ్య | అజైకపాద | | కొడిశపాల పురుహూంతము | పచ్చకర్పూరం | |
| ఉ | పు | మీ 4 | శని | సవ్య | అహిర్బు ధ్న్యుడు | పెద్ద మంచపుకోళ్లు4 | చెంగల్వకోష్టు వట్టివేళ్ళు చందనము- దర్భమూలములతోడి నీరు మ్రానిపసుపు | వ్రీహి ధాన్యములు | అన్నము |
| రే | స్త్రీ | మీ 4 | బుధ | సవ్య | పూషుడు | చేప 3 (32) | కస్తూరి పసుపు | పండ్లు అక్షంతలు గోవు ఈ దక్షిణ దవ్యములు లభించనిచో ప్రతినిధిగా దూడలతో కంచుపాత్రలతో గోవునీయవలెను. | |

| నక్షత్రములు | దేవతలు | గణములు | జంతువులు | పక్షులు | వృక్షములు | తిర్యగూర్ధ్వాధో ముఖములు |
|---|---|---|---|---|---|---|
| అశ్వని | అశ్వినిదేవతలు | దేవగణం | గుఱ్ఱము | భేరుండపక్షి | ముష్టిచెట్టు | తిర్యఙ్ముఖం |
| భరణి | యముడు | మనుష్యగణం | యేనుగ | కాకి | ఉశిరిక చెట్టు | అధోముఖం |
| కృత్తిక | అగ్నిహోత్రు | రాక్షసగణం | మేక | నెమలి | మేడిచెట్టు | అధోముఖం |
| రోహిణి | బ్రహ్మ | మనుష్యగణం | సర్పము | హంస | నేరేడు చెట్టు | ఊర్ధ్వముఖం |
| మృగశిర | చంద్రుడు | దేవగణం | ఆడసర్పము | కోడి | చంద్రచెట్టు | తిర్యఙ్ముఖం |
| ఆరుద్ర | రుద్రుడు | మనుష్యగణం | కుక్క | క్రౌంచపక్షి | చంద్రచెట్టు | ఊర్ధ్వముఖం |
| పునర్వసు | అదితి | దేవగణం | అడపిల్లి | హంస | వెదురు చెట్టు | తిర్యఙ్ముఖం |
| పుష్యమి | బృహస్పతి | దేవగణం | ఆడమేక | నీరుకాకి | అశ్వత్థ చెట్టు | ఊర్ధ్వముఖం |
| ఆశ్రేష | సర్పము | రాక్షసగణం | పిల్లి | చిట్టుకుర్వి | పొన్న చెట్టు | అధోముఖం |
| మఖ | పితృదేవతలు | రాక్షసగణం | యెలుక | బోరువ | మఱ్ఱి చెట్టు | అధోముఖం |
| పుబ్బ | భగుడు | మనుష్యగణం | ఆడయెలుక | గెడ్డ | పాలాశచెట్టు (మోదుగ) | అధోముఖం |
| ఉత్తర | అర్యమ్నుడు | మనుష్యగణం | యెద్దు | మానుకుత్తి | రేగు చెట్టు | ఊర్ధ్వముఖం |
| హస్త | సూర్యుడు | దేవగణం | ఆడయెనుము | చిలుర | జువ్వి వృక్షం | తిర్యఙ్ముఖం |
| చిత్త | త్వష్టదేవతా | రాక్షసగణం | పులి | ఆడకొంగ | బిల్వవృక్షం | తిర్యఙ్ముఖం |
| స్వాతి | వాయువు | దేవగణం | యెనుము | గరుడపక్షి | వొద్ది చెట్టు | తిర్యఙ్ముఖం |
| విశాఖ | ఇంద్రాగ్ని | రాక్షసగణం | ఆడపులి | గుడ్లగూబ | ఉన్మత్త చెట్టు | అధోముఖం |
| అనూరాధ | మిత్రుడు | దేవగణం | ఆడజింక | చిలుక | పనస చెట్టు | తిర్యఙ్ముఖం |
| జ్యేష్ట | ఇంద్రుడు | రాక్షసగణం | జింక | చాతకపక్షి | పోక వృక్షం | తిర్యఙ్ముఖం |
| మూల | రాక్షసుడు | రాక్షసగణం | ఆడకుక్క | చక్రవాకం | సజ్జవృక్షం | అధోముఖం |
| పూర్వాషాఢ | ఆపోదే-తా | మనుష్యగణం | కోతి | కొంగ | చింత వృక్షం | అధోముఖం |
| ఉత్తరాషాఢ | విశ్వేదేవతలు | మనుష్యగణం | ముంగిస | కోకిలపక్షి | వేరుపనస చెట్టు | ఊర్ధ్వముఖం |
| అభిజిత్ | బ్రహ్మ | | | | | |
| శ్రవణం | విష్ణువు | దేవగణం | ఆడకోతి | సముద్రకాకి | గంగరావి చెట్టు | ఊర్ధ్వముఖం |
| ధనిష్ట | వసువులు | రాక్షసగణం | ఆడసింహం | తుమ్మెద | జమ్మిచెట్టు | ఊర్ధ్వముఖం |
| శతభిషం | వరుణుడు | రాక్షసగణం | ఆడగుఱ్ఱము | ఆడకోకిల | చంద్రచెట్టు | ఊర్ధ్వముఖం |
| పూర్వాభాద్ర | అజైకపాదుడు | మనుష్యగణం | సింహం | పావురాయి | బూరుగ చెట్టు | అధోముఖం |
| ఉత్తరాభాద్ర | అహిర్బుధ్న్యు | మనుష్యగణం | గోవు | గుడ్లగూబ | పిచుమందవృక్షం (వేప) | ఊర్ధ్వముఖం |
| రేవతి | పూషాఖ్యుడు | దేవగణం | ఆడయేనుగ | ఆడనెమలి | మధూక (ఇప్పచెట్టు) | తిర్యఙ్ముఖం |

# రాశి ఫలితములు



## మేషరాశి

**ఆదాయం : 8** **రాజపూజ్యం 4**

**వ్యయం : 14** **అవమానం 3**

**(అశ్విని 1, 2, 3, 4 భరణి 1, 2, 3, 4 కృత్తిక 1 పాదం వరకు)**

ఈరాశివారికి మే 1వరకు గురుడు జన్మమందు సువర్ణమూర్తి తదాది ఆవత్సరాంతం ద్వితీయమందు తామ్రమూర్తి శని ఈ సంవత్సరమంతయూ లాభమందు లోహమూర్తి మరియు ఈ వత్సరమంతయు రాహువు ద్వాదశ స్థానమున కేతువు షష్ఠమ స్థానమున రజిత మూర్తులుగా నుండెదరు.

ఈ రాశి వార్కి గతము కన్నా మిన్నగాను చాలా ప్రశాంతముగా నుండును. ఆరోగ్యము వృద్ధి చెందును. మానసిక ఉల్లాసము, కుటుంబ సుఖ సంతోషాదులు కల్గును. ధైర్య సాహసములతో చేసే ప్రతీ పనీ విజయవంతమగును. ఉన్నత కీర్తి ప్రతిష్ఠలు ప్రశంసలు అందుకొనెదరు. అందరితో కలసి మెలసి సామరస్యముగా నుందురు. మీ ప్రవర్తన మీకు ముందడుగుకు సహకరించును. ధార్మిక కార్యక్రమములలో విరివిగా పాల్గొనుట మరియు వాటికి సహకారము అందించెదరు. ఆదాయ మార్గములు అనేక రూపాలుగా వృద్ధి చెందును. ఉన్నతాధికారులు మీపై ఈర్ష్య అసూయలతో నుందురు. కావున తగు మాత్రముగా వ్యవహరించవలెను. బంధుమిత్రులు శతృవులు మిత్రులుగా మారును. మీ ఆలోచనే వారికి ముఖ్యమగును. నూతన వస్తు లాభములు వాహన సౌఖ్యము కల్గును. భూ గృహాది ప్రయత్నములు స్వల్ప శ్రమచే కార్య రూపము దాల్చును. శక్తికి మించిన పనులు ప్రారంభించుట వాటిని పూర్తిచేయుటకు అధిక శ్రమ పడవలసి వస్తుంది. దీర్ఘకాలిక ఆలోచనలు కార్యరూపము దాల్చును. నేత్ర సంబంధమైన సమస్యలు ఉత్పన్నము కావచ్చును. జాగ్రత్త వహించాలి. వ్యాపార వాణిజ్య వర్గాల వారికి ఆశించిన లాభములు లభించును. వ్యాపారములు విస్తరించెదరు. వ్యవసాయ వర్గాల వార్కి రెండు పంటల యందు కలసి వస్తుంది. మీ క్రింద పనిచేయువారు తరచు మారటము వలన కొంత అసౌకర్యము ఉంటుంది. ఉపాధ్యాయులు, న్యాయవాదులు, ఆడిటర్లు తమ తమ రంగాలలో స్పష్టమైన ఆధిక్యతను ప్రదర్శించెదరు. పదోన్నతులు కల్గును. సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లు, డాక్టర్లు వ్యక్తిగత నైపుణ్యము వృద్ధి చెందును. ప్రశంసాత్మక పనితీరు గుర్తింపు లభించును. విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి ప్రథమ శ్రేణి ఫలితాలు పొందుతారు. సినీ చిత్ర పరిశ్రమలకు చెందిన వారు, ఫోటోగ్రాఫర్లు, కళాకారులు తమ తమ రంగములకు అధిక పెట్టుబడులు పెట్టి సంవత్సరాంతమున కల్గు లాభములతో సంతృప్తి చెందెదరు. కార్మికులకు వస్తు లాభములు వేతనముల పెంపు సంతృప్తి కలుగజేయును. రాజకీయ ప్రయత్నాలు ఫలించును. ఫలితములు ఆశాజనకంగా నుండును.

వీరు రాహుగ్రహ జపము, సుబ్రహ్మణ్య ఆరాధన, లలితా సహస్రనామ స్తోత్ర పారాయణ చేయుట మధ్య మధ్య కల్గు దుష్ట ఫలితములు తొలగి సత్ఫలితములను పొందగలరు. వీరికి 3, 8, 9, 12, 17, 18 తేదీలు గురు కుజ శని వారములు యోగ ప్రదములు. ఆయా తేదీలు ఈ వారములు కలసిన మరింత శుభప్రదము.

**ఏప్రియల్ :** భూగృహ ప్రయత్న సాఫల్యత, వ్యవహార జయము, శతృవులు మిత్రులుగా మారుట, బంధుమిత్రుల యందాధిఖ్యత, అధికారుల ద్వంద్వ వైఖరి వలన వృత్తిలో ఇబ్బందులు, దూర ప్రయాణముల వలన శ్రమ కల్గును.

**మే :** ఈ నెల పూర్వార్థమందు అధిక ఇబ్బందులను ఎదుర్కొనుట, అధిక ధన వ్యయము, స్థాన చలనము, ఆరోగ్య భంగము కల్గును. ఉత్తరార్థమందు క్రమేపి పరిపుష్టి అధికార మైత్రితో కార్యానుకూలత, మిత్ర లాభముతో పాటు సుఖ సంతోషాదుల నొందగలరు.

**జూన్ :** వృత్తి ఉద్యోగాదులలో శ్రమకు తగిన ఫలితములు, అధికార సహకారము వలన ఋణ సదుపాయము లభించును. బంధుమిత్రులు సహకార వైఖరి మిమ్ములను ఆశ్చర్యపరచును. దూర ప్రయాణములు వలన లాభములు కల్గును.

**జూలై :** కుటుంబ ఆరోగ్యములలో స్థిరత్వము, మానసిక ప్రశాంతత, సంతానము వలన అధిక శ్రమ, భూగృహ ప్రయత్నములకు సానుకూల వాతావరణము, ప్రయాణముల వలన అనుకూలతలు కల్గును.

**ఆగష్టు :** నూతన ప్రయత్నములకు అవరోధములు, ఆర్థికముగా అనుకూలతలున్నప్పటికినీ తగిన వ్యయ ప్రయాసలు, సంతాన పూర్వక చిక్కులు, వ్యవహారాదుల యందు స్థంభన అధికారుల ద్వంద్వవైఖరి, మిత్ర సహాయంతో కొంత సంతృప్తి కల్గును.

**సెప్టెంబరు:** ఆత్మ స్థైర్యము, ధైర్య సాహసములతో వృత్తిలో గణనీయమైన అభివృద్ధి, అధికార సహవాసముచే కార్యసిద్ధి, బంధుమిత్ర సమాగమము, వినోదవిలాస వస్తు సేకరణ వ్యవహారాదులలో అనుకూల పరిస్థితులు, నష్ట ద్రవ్య ప్రాప్తిచే సంతృప్తి.

**అక్టోబరు :** సోదర సహాయము, ఆంతరంగిక వ్యవహారములలో పరాధీనత, కుటుంబ సుఖ సంతోషాలు, వృత్తి ఉద్యోగాదులలో ప్రోత్సాహకరమైన పరిస్థితులు, శ్రేయోభిలా షులు, మిత్రుల సహాయ సంపత్తులు అధికార అనుగ్రహము పొందెదరు.


**నవంబరు :** అధికార అనుగ్రహముచే నూతన ప్రయత్న సాఫల్యత, వృత్తిలో సంచలనాత్మకమైన మార్పులు, దీర్ఘకాలిక వ్యవహార జయము, బంధువర్గములలో ప్రత్యేక ఆకర్షణ, స్త్రీ సహాయం, వినోద, విలాస వస్తు సేకరణ తద్రీత్యా ఆర్థిక లోటు కల్గును.

**డిసెంబరు :** క్రమేపి స్వయం సమృద్ధి పరిస్థితులు నెలకొనుట, ఆర్థిక స్వావలంబన, కుటుంబ సభ్యుల సహకారము, బంధుమిత్రులతో సంఘీభావము, వినోద విలాస కార్యక్రమాలకు తరచూ పాల్గనుట, భూగృహ సాఫల్యత కల్గును.

**జనవరి :** కుటుంబ ఆర్థిక స్థితిగతులలో మెరుగుదల, ఆకస్మిక ప్రయాణములు తద్రీత్యా లాభములు, సంఘ గౌరవాదులు, సంతాన కళత్ర పూర్వక అనారోగ్య చికాకులు పెద్దల సహాయ సహకారాలతో వ్యవహార పరిష్కారములు లభించును.

**ఫిబ్రవరి :** కుటుంబ సుఖ సంతోషాదులు, వ్యవహారాదుతో చురుకుదనము, సంఘ గౌరవాదులు, బంధుమిత్ర సమాదరణ, వాహన సౌఖ్యము, దూర ప్రయాణములు అనుకూలించుట కల్గును.

**మార్చి :** బంధుమిత్రుల సహాయ సంపత్తులు, అధికార అనుగ్రహము, కుటుంబ సౌఖ్యము, సోదర, పితృ సంబంధమైన వారితో అనుకూలత వారి సహాయముతో లాభము, వ్యవహార జయము, ఋణ విముక్తి,వృత్తిలో గౌరవ ప్రతిష్ఠలు కల్గును.



# వృషభరాశి

**ఆదాయం: 2** **రాజపూజ్యం: 7**

**వ్యయం 8** **అవమానం: 3**

**(కృత్తిక 2,3,4 రోహిణి 1,2,3,4 మృగశిర 1,2 పా॥వరకు)**

ఈ రాశి వారికి గురుడు మే 1 వరకు ద్వాదశ స్థానమున లోహమూర్తి తదాది ఆవత్సరాంతం జన్మస్థానమున రజితమూర్తి శని ఈ సంవత్సరమంతయూ దశమ స్థానమున తామ్రమూర్తి మరియు ఈ సంవత్సరమంతయూ రాహువు ఏకాదశ స్థానమున కేతువు పంచమ స్థానమున సువర్ణ మూర్తులుగా నుండెదరు.

ఈ రాశి వారికి కొంత మిశ్రమ ఫలితాలు లభిస్తాయి. శుభ సంబంధ కార్యక్రమముల నిర్వహణ, వాటి కొరకు అధిక వ్యయ ప్రయాసలు కల్గును. వాటిని విజయవంతముగా పూర్తిచేయుదురు. ఆరోగ్యముపట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరము. ఉద్యోగరీత్యా స్థాన చలనములు తప్పనిసరి కావచ్చును. బంధు మిత్రాదులతో మితభాషణము, పట్టుదలతో కష్టించి పనిచేయుదురు. మీ ప్రయత్నములకు దైవ బలముతోడై సఫలీకృతమగును. బుద్ధి పూర్వకముగా చేసే మీ స్వంత ఆలోచనలు పనికివస్తాయి. ఆర్థిక పరిస్థితులు నిరంతరము మీకు సంఘర్షణకు గురిచేయును. ఋణసేకరణ తప్పనిసరియగును. కానీ వాటిని స్వల్పకాలములో తిరిగి తీర్చివేయుటతో కొంత ప్రశాంతత లభించును. కుటుంబ సభ్యులతో ప్రయాణములు మీకు ఆనందము సంతోషము కల్గించును. గృహ నిర్మాణ కార్యక్రమములు, ఆస్థి వ్యవహారములు ఆలస్యముగా నడచును. మీ కఠోర శ్రమ ప్రతిభాపాటవములను ప్రభుత్వ సంబంధ గుర్తింపులు లభించును. భార్యా పిల్లలతో సరిగా సమయము కేటాయించలేక పోవటం అసంతృప్తికి గురిచేయును. వృత్తి ఉద్యోగాదులలో అంకిత భావంతో పనిచేయటం వలన మరింత పనిభారం పెరుగును. వ్యాపార వాణిజ్య వర్గాల వారు అధిక పెట్టుబడులు వ్యాపార విస్తరణలు తప్పనిసరియగును. స్వల్ప ఒడిదుడుకులతో సామాన్య లాభములు కల్గును. వ్యవసాయ వర్గాల వార్కి యంత్ర పరిశ్రమల సాయం ఉపకరిస్తుంది. ప్రాకృతిక విపత్తులు కొంత యిబ్బందికి గురిచేసిననూ రెండవ పంట లాభదాయకముగా నుండును. అధ్యాపకులు, న్యాయవాదులు, ఆడిటర్లు అధిక శ్రమచేయవలసి యుంటుంది. నిత్యము దూర ప్రయాణములు తప్పనిసరియగును. స్థాన చలనముతో కూడిన పదోన్నతులు లభిస్తాయి.

సాంకేతిక నిపుణులకు డాక్టర్లు, ఇంజనీర్లకు పనితీరులో గుర్తింపులు లభించును. విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. అలసత్వము, నిర్లక్ష్య వైఖరితో వెనుకంజ వేయవలసి వస్తుంది. సామాన్య ఫలితములు లభిస్తాయి. విదేశీ విద్యా ప్రయాణములు సంవత్సర మధ్య కాలములో నెరవేరును. సినీ చిత్ర పరిశ్రమల వారు కళాకారులు ప్రశంసలు పొగడ్తలతో ఉప్పొంగును. ఆర్థిక లావాదేవీలు స్వల్పము. కార్మిక వర్గాల వారికి సమష్టి కృషితో కొంత సత్ఫలితాలు లభిస్తాయి. రాజకీయపరమైన ప్రయత్నాలు స్తబ్దతగా నుండును. మందకొడిగా సాగును. వీరు ఈ సంవత్సరము గురుగ్రహ శనిగ్రహ జపములు, నమక పారాయణ, దత్తచరిత్ర పారాయణ చేయుటవలన కొన్ని దుష్ఫలితములు తొలగి శుభ ఫలితములను పొందగలరు. వీరికి 4, 6, 7, 13, 15, 25, 16 తేదీలు శుక్రవారము యోగప్రదము. ఆయా తేదీలతో ఈ వారము కలసిన మరింత శుభప్రదము.

**ఏప్రియల్:** బంధుమిత్రవైరము, అవమానములు, వృత్తి ఉద్యోగాదులలో అధికార వేధింపులు, కుటుంబ అనారోగ్యములు, స్థానచలన ప్రయత్నములు సఫలీకృతమగుట, కుటుంబ కలహాలు తరచు వివాదములు కల్గి అశాంతిని కలుగజేస్తాయి.

**మే :** శారీరక మానసిక శ్రమలతో కార్యానుకూలత, నిరాడంబరత, వృత్తిలో ప్రశంశలు సోదర మూలక కుటుంబ అభివృద్ధి, బంధుమిత్రుల యందాధిక్యత, భూగృహ ప్రయత్న సాఫల్యత తద్రీత్యా అధిక ధనవ్యయం కల్గును.

**జూన్ :** వృత్తి ఉద్యోగాదులలో మంచి అభివృద్ధి తద్రీత్యా మంచి ఆదాయం, కుటుంబ పరమైన సుఖసంతోషాదులు సంతాన సౌఖ్యం, అధికార సహాయమున కార్యాను కూలత, సంఘ గౌరవాదులు అప్పుడప్పుడు అధికశ్రమ పడవలసి వచ్చును.

**జూలై :** తీర్థయాత్రా సందర్శన, దూరదేశ గమనము, ఆర్థిక పరిస్థితులు అనుకూలించును. బంధు మిత్రులు, స్నేహితులతో ఘర్షణ వైఖరికి దూరముగా నుండుట మేలు.

**ఆగస్టు:** కుటుంబ వివాదములు అప్పుడప్పుడు ఇబ్బందిని కలుగజేస్తాయి. అధికార సహాయం, బంధుమిత్రుల అనుకూలతలు కార్యసాధనకు మార్గాన్ని చూపుతాయి. శక్తికి మించిన పనుల జోలికి పోయి భంగపడవలదు.

**సెప్టెంబరు:** వృత్తిలో మంచి ఆదాయం, శక్తికి మించిన శ్రమ, సంఘ గౌరవాదులు బంధుమిత్రులతో అనుకూల వైఖరి, సుఖసంతోషాదులు, అధికారుల అండదండలతో కార్యజయము కల్గును. ఇతరుల విషయాలలో తలదూర్చి అనవసర ప్రయాస పొందెదరు.

**అక్టోబరు :** దూరప్రయాణాల వలన అలసట, ఇబ్బందులు, అధిక ధన వ్యయములు, శతృభయము, తగిన ఆదాయం ఉన్నప్పటికిన్నీ చికాకులు, శ్రమ తప్పవు. అధికారుల వలన అనుకూలతలు వృత్తిలో మంచి ఆదరణలు కల్గుతాయి.


**నవంబరు:** శక్తివంచన లేకుండా శ్రమించి శ్రమకు తగిన ఫలితములను సాధించగలరు. అధికార గణసహాయ సంపత్తులు ఆశ్చర్యాన్ని కల్గించే విధంగా ఉంటాయి. బంధుమిత్రులు అనుకూలము. పట్టువిడుపు ధోరణి అవలంభించుట మేలు.

**డిసెంబరు :** ఆర్థికాభివృద్ధి, కుటుంబ సుఖసంతోషాదులు, వృత్తిలో ఆదరణ, గౌరవ ప్రతిష్ఠలు, మిత్రసహాయం, స్త్రీల వలన సహాయ సంపత్తులు, అధికార సహకారం, కార్యానుకూలత వినోద విలాస వస్తు సేకరణ జరుగును.

**జనవరి :** సంతృప్తికరమైన ఆదాయము, శుభసంబంధ కార్యక్రమములో పాల్గనుట, తద్రీత్యా అధిక ధన వ్యయము, దూర ప్రయాణాల వలన అలసట తగిన ఫలితములు, అభివృద్ధి కార్యక్రమాల్లో పెట్టుబడులు, అధికార వర్గాల సహాయ సంపత్తులు ఉంటాయి.

**ఫిబ్రవరి :** దూర ప్రయాణాల వలన, దూరబంధువుల వలన ప్రమాదభరితమైన పరిస్థితి అధికారుల నిర్లక్ష్య వైఖరితో కార్యవిలంబం, ఔషధ సేవనం, వృత్తిలో చికాకులు, అవహేళన, ఆం దోళనలు తరచు ఇబ్బందులు కలుగజేయును. సంయమనం పాటించుట ఉత్తమం

**మార్చి :** అలసట, అధిక ధన వ్యయము, తరచు కోపావేశములు ఉన్నప్పటికిన్నీ అధికార అండదండలు బంధుమిత్ర ఊరడింపులు, బుజ్జగింపులు మంచి మార్గాన్ని చూపు తాయి. కార్యాలస్యము అయ్యే అవకాశములు ఎక్కువ.



# మిథునరాశి

**ఆదాయం: 5** | **రాజపూజ్యం : 3**

**వ్యయం: 5** | **అవమానం : 6**

**(మృగశిర 3, 4 ఆర్ద్ర 1,2,3,4 పునర్వసు 1,2,3 పాదముల వరకు)**

ఈ రాశి వారికి మే 1 వరకు గురుడు లాభస్థానమున సువర్ణమూర్తి తదాది ఆ వత్సరాంతం ద్వాదశ స్థానమున లోహమూర్తి ఈ సంవత్సరమంతయూ శని భాగ్యస్థానమున స్వర్ణమూర్తి మరియు ఈ సంవత్సరమంతయూ రాహువు దశమ స్థానమున కేతువు చతుర్థ స్థానమున లోహమూర్తులుగా నుండెదరు.

ఈ రాశివార్కి ఆరంభము మంచి కీర్తిప్రతిష్ఠలు, తేజస్సుతో ప్రకాశించును. మీ శక్తియుక్తులు కలసివస్తాయి. శత్రునాశనము మనస్సంతోషము ఆహ్లాదమును కలిగించును. మీరు తలపెట్టిన కార్యము తప్పక విజయము సాధిస్తారు. ఇతరులు మరియు బంధుమిత్రుల సహకారం అంతంత మాత్రమే. ఆర్థిక స్వాతంత్ర్యము ప్రమాదకరము. నూతన వస్తు కొనుగోళ్ళు పెరుగును. విచ్చలవిడిగా ఖర్చులు కొంత ఆందోళనకు గురిచేయును. ఆదాయ మార్గముల వృద్ధి, గతములో చేసి దీర్ఘకాలిక పెట్టుబడుల ఫలితము కొంత ఊరట కల్గించును. ప్రియమైన వారితో కొన్ని సందర్భాలలో కఠినముగా వ్యవహరించక తప్పకపోవచ్చు. సంవత్సర మధ్య కాలములో ఆరోగ్యపరమైన ఇబ్బందులు, అప్పుడప్పుడు భార్యా పిల్లలతో వైరము కొంత ఆందోళనలకు గురిచేయును. క్షణికావేశములు తగ్గించుకొనవలెను. ఓర్పుయే మీకు శ్రీరామరక్షగా ఉపయోగపడును. స్వల్పకాలము సంతోషము కలిగించును. ఎక్కడకు వెళ్ళినా మంచి ఆదరణ సుఖభోజనము లభించును. వ్యవహారములు జటిలమైననూ బలవంతముగా పరిష్కారమగుతాయి. స్వపక్షము బలం క్రమముగా పుంజు కొంటుంది. రాజకీయ ప్రమేయము తప్పక పోవచ్చును. ప్రత్యక్ష లేక పరోక్ష పదవీ యోగము కల్గును. వ్యాపార వాణిజ్య వర్గాల వార్కి పెట్టుబడుల వలన లాభములు షేరు మార్కెట్టు భాగస్వామ్య వర్గాల బలముతో ముందుకు సాగును. వ్యవసాయ వర్గాల వార్కి రెండు పంటలు ఆశాజనకంగా నుండును. దిగుబడులు గిట్టుబాటు ధరలు లభించును. ఉపాధ్యాయులు, న్యాయవాదులు, ఆడిటర్లు ప్రతిభాపాటవము ఆదర్శముగా నుండును. సేవా కార్యక్రమములు సాంఘిక సేవాసక్తి పెరుగును. సంతృప్తికరమైన ఆదాయం లభించును.

సాంకేతిక నిపుణులు, డాక్టర్లు, ఇంజనీర్లు వృత్తిరీత్యా అధిక శ్రమపడవలసి వస్తుంది. దూరదేశ గమనము కొంతకాలము అసౌకర్యముగా నుండును. విద్యార్థులకు మిశ్రమ ఫలితాలు లభిస్తాయి. ప్రత్యేక దృష్టి శ్రద్ధా కనబరచిన ఉత్తమ శ్రేణి ఫలితాలు పొందుతారు. సినీ చిత్ర పరిశ్రమల వారు, కళాకారులు కొనసాగింపు ధోరణితో నడుస్తారు. భాగస్వామ్యములు కలసివస్తాయి. కార్మిక వర్గాల వార్కి వేతనవృద్ధి యాజమాన్య ప్రోత్సాహము లభిస్తుంది.

వీరు ఈ సంవత్సరము గురు, శని, రాహు గ్రహశాంతులు తరచు జరిపించుట అవసరము. ప్రయాణమందు కేతు గ్రహ స్మరణము కార్యసిద్ధికి తోడ్పడగలదు. వీరికి 1, 5, 10, 14, 19, 23 తేదీలు రవి వారములు యోగదాయకములు. ఆయా తేదీలు వారములు కలసిన మరింత శుభప్రదము.

**ఏప్రియల్ :** దూర ప్రయాణముల వలన ఇబ్బందులు, అధికార చికాకులు, వృత్తి ఉద్యోగా దులలో గౌరవ ప్రతిష్ఠలు, పట్టుదలతో కార్యసాధన, శత్రుజయం, బంధు మిత్ర సమాదరణ, కుటుంబ సుఖ సంతోషాదులు కల్గును.

**మే:** శ్రమ చికాకులు ఉన్నప్పటికిన్నీ మిత్ర సహాయం, అధికార అండదండలతో ముందుకు సాగి పోగలరు. కార్యసాధన, అప్పుడప్పుడు వివాదములు ఉంటాయి. ఏది ఏమైనా జాగ్రత్త అవసరం.

**జూన్ :** శారీరక కుటుంబ అనారోగ్యములు, ఆప్తవియోగం, శ్రమ, చికాకులతో అశాంతి కల్గుతుంది. దూర ప్రయాణాలు తప్పనిసరియై అసౌకర్యములకు గురికావలసి వస్తుంది. అధికార, అనధికార వర్గాలతో చిక్కులు ఏర్పడతాయి.

**జూలై :** స్త్రీ సహాయం, అధికార అనుగ్రహం, కుటుంబ సౌఖ్యం, సంఘ గౌరవాదులు, ఆరోగ్యభంగం, నూతన ప్రయత్న రూపకల్పన, ఋణ విమోచనలు, సన్మాన ములు, స్వల్ప శ్రమతో కార్యసాధన కల్గును.

**ఆగష్టు:** క్రమేపి స్వయం సమృద్ధి పరిస్థితులు నెలకొనుట, ఆర్థిక స్వావలంబన, కుటుంబ సభ్యుల సహకారము, బంధుమిత్రులతో సంఘీభావము, వినోద విలాస కార్యక్రమాలకు తరచూ పాల్గనుట, భూగృహ సాఫల్యత కల్గును.

**సెప్టెంబర్ :** వృత్తి ఉద్యోగాదుల్లో పూర్తి అనుకూలత, శ్రమచే కార్యసాధన, అధికారుల వలన ఇబ్బందులు, కుటుంబ సుఖ సంతోషాదులు, ఈర్ష్యా ద్వేషపరులతో ఇబ్బందులు, ఋణ సేకరణ పరిస్థితులేర్పడుతాయి.

**అక్టోబరు :** ఆత్మ స్థైర్యము, ధైర్య సాహసములతో వృత్తిలో గణనీయమైన అభివృద్ధి, అధికార సహవాసముచే కార్యసిద్ధి, బంధుమిత్ర సమాగమము, వినోద విలాస వస్తు సేకరణ వ్యవహారాదులలో అనుకూల పరిస్థితులు, నష్టద్రవ్య ప్రాప్తి కల్గును.

**నవంబరు :** బంధుమిత్రుల సహాయ సంపత్తులు, అధికార అనుగ్రహము, కుటుంబ సౌఖ్య ము, పితృసంబంధమైన వారితో అనుకూలత, అందుచే లాభము వ్యవ హారము జయము, ఋణ విముక్తి, వస్తుసేకరణ, వృత్తిలో గౌరవప్రతిష్ఠలు కల్గును.

**డిశంబరు :** కుటుంబ సుఖ సంతోషాదులు, వ్యవహారాదులలో చురుకుదనము, సంఘ గౌరవాదులు బంధుమిత్ర సమాదరణ, వాహన సౌఖ్యము, దూర ప్రయాణములు అనుకూలించుట కల్గును.

**జనవరి :** అధికారపరమైన నిరాదరణ, చిక్కులు, పరాధీనత, ఋణసేకరణ, ఋణ దాతల వత్తిడి, అపవాదులు, నిరాశా నిస్పృహ మధ్య క్షణమొక యుగమని తలపించు పరిస్థితి, వృత్తిలో ఇబ్బందులు, ఇతర వ్యవహారాల్లో మోసగింపబడుట జరుగును.

**ఫిబ్రవరి :** వినోద విలస కార్యక్రమముల వలన ఖర్చులు, కుటుంబ సుఖ సంతోషాదులు, భూగృహాది విషయాలలో అనుకూలతలు, అధికార అనుగ్రహం, సంఘ గౌరవాదులు మైత్రీలాభం చేకూరుతాయి.

**మార్చి :** కళత్ర విషయమై చికాకులు, మిత్ర సహాయం ఉన్నప్పటికిన్నీ బంధువుల నిరాదరణ, శత్రు భావముతో వివాదములు అధిక ఖర్చులు, అనాలోచితంగా కార్యక్రమములలో పాల్గని ఇబ్బందులకు గురియగుట కల్గును.



# కర్కాటకరాశి

**ఆదాయం: 14** **రాజపూజ్యం: 6**
**వ్యయం : 2** **అవమానం: 6**
**(పునర్వసు 4, పుష్యమి 1,2,3,4 ఆశ్లేష 1,2,3,4 పాదముల వరకు)**

ఈ రాశి వారికి మే 1 వరకు గురుడు దశమ స్థానమున తామ్రమూర్తి తదాది ఆవత్సరాంతం లాభస్థానమున తామ్రమూర్తి. ఈ సంవత్సరమంతయూ శని అష్టమ స్థానమున రజితమూర్తి మరియు ఈ సంవత్సరమంతయూ రాహువు భాగ్యస్థానమున కేతువు తృతీయ స్థానమున సువర్ణమూర్తులుగా నుండెదరు.

ఈ రాశివార్కి గతముతో పోలిస్తే కొంత మెరుగైన పరిస్థితులు ఉంటాయి. నిత్యము ఏదో ఒక విషయముపై వాద ప్రతివాదనలు వత్తిడి ఎదురవుతాయి. స్వశరీర ఆరోగ్యముపట్ల అత్యంత జాగ్రత్త వహించాలి. బంధుమిత్రాదులతో వివాదాస్పద వైఖరి సహాయ నిరాకరణ కొంతవరకు యిబ్బంది కల్గించును. అయిననూ మీ స్వంత ఆలోచనలు ఉపకరిస్తాయి. అప్పుడప్పుడూ ఆపత్కాలంలో ఊహించని సహకారము లభించి ఊరట కల్గును. ఆర్థిక పరిస్థితులు ఆదాయ మార్గములు మెరుగుగా ఉన్నప్పటికినీ అనవసర వృథా వ్యయముతో మరల లోటు కన్పించును. మధ్యవర్తిత్వము షేరు మార్కెట్ వంటి వ్యవహారములకు దూరముగా నుండుట మేలు. సోదరులతో స్వల్ప వైరి ధోరణులు అప్పుడప్పుడూ కలచివేస్తుంది. కుటుంబములో భార్యా పిల్లల సహకారము వారి సంపూర్ణ సహకారముచే ప్రశాంతత కల్గును. వ్యాపార వాణిజ్య వర్గాల వార్కి నూతన ప్రయత్నములకు అవరోధములు ఉండును. ఉద్యోగ వర్గాల వలన సమస్యలు పెరుగును. సాధారణ లాభములతో బయటపడును. వ్యవసాయదారులకు మొదటిపంట కన్ననూ రెండవ పంట లాభదాయకము. విద్యార్థులు మొండి వైఖరి విడనాడి పెద్దల సలహా సూచనలు పాటిస్తే ఫలితం అనుకూలంగా ఉంటుంది. ఆరోగ్యపరమైన విషయమై తగు జాగ్రత్తలు అవసరం. ఉపాధ్యాయులు, న్యాయ వాదులు, ఆడిటర్లు తమ తమ వృత్తులలో ఛాలెంజ్‌గా పనిచేస్తారు. దూర ప్రయాణములు చేయవలసి వస్తుంది. సినీ చిత్ర పరిశ్రమల వారు, కళాకారులు కొంతమేరకు సమస్యలు ఉన్నప్పటికీ గుంభనముగా పనిచేస్తారు. దీర్ఘకాలము వెనుకటి ప్రాజెక్టులు కొనసాగుతాయి. రాజకీయ వ్యవహారాదులతో మీ సహకారము యితరులకు ఉపకరిస్తాయి. ప్రత్యక్ష ప్రమేయము మంచిది కాదు. కార్మిక వర్గాల వార్కి నిరంతరము యాజమాన్యముతో వివాదాస్పద వైఖరివలన నష్టములు కల్గుతాయి. రాజీ ధోరణితో ఉండి సామరస్యముగా నిలబడిన భవిష్యత్‌కు మేలు జరుగుతుంది.

వీరు ఈ సంవత్సరము శని రాహు గ్రహశాంతులు తరచు జరిపించుకొనుట వలన మరింత శుభప్రదములు కల్గును. వీరికి 2, 3, 11, 12, 20, 21 తేదీలు సోమ, గురువారములు యోగప్రదములు. ఆయా తేదీలు వారములు కలసిన మరింత శుభప్రదముగా నుండును.

**ఏప్రియల్ :** శారీరక కుటుంబ అనారోగ్యములు ఔషధ సేవ, స్థాన చలనము, ఆర్థిక ఇబ్బం దులు కొంత వరకు అధికార చికాకులు, దైవచింతన, పరాధీనత, మోసగింప బడుట, కళత్ర లేక సోదర పూర్వకమైన ఇబ్బందులు, ఇక్కట్లు కల్గును.

**మే :** వ్యవహారములందు జయము, అధికారుల సహాయం, వృత్తి ఉద్యోగాదులలో మెరుగైన వాగ్ధాటితో కార్యానుకూలత, సంఘ గౌరవాదులు, వినోద విలాస కార్యక్రమమునకు ధన వ్యయము తద్వస్తు సేకరణ జరుగును.

**జూన్ :** వినోద విలాస కార్యక్రమాల పట్ల ఆసక్తి, అధికారుల అనుగ్రహం, కుటుంబ వివాదములు, దూర ప్రయాణాల వలన అనుకూలత, ఈర్ష్యాద్వేష పనులపట్ల అప్రమత్తంగా నుండవలెను. గౌరవ ప్రతిష్ఠలు పెరుగును.

**జూలై :** భూగృహ విషయ వివాదములు, కళత్ర వర్గ విచారము – బంధుమిత్ర నిరాదరణ, వృత్తి ఉద్యోగాదులలో అధికారుల జోక్యం, అధిక ధన వ్యయము, శ్రమ చికాకులు ఆరోగ్య భంగం కల్గుతుంది.

**ఆగష్టు :** మానసికోల్లాసము, స్త్రీ సహాయం, ఆర్థికపరమైన అనుకూలతలు, శతృజయము, బంధుమిత్రుల పట్ల సమయస్ఫూర్తితో వ్యవహరించుట, విలాస వస్తువుల కొను గోళ్ళు కల్గును.

**సెప్టెంబరు:** శతృజయము, ఋణసేకరణ, అధికారుల నిర్లిప్తత, పరాధీనత, అనారోగ్యము, ఔషధసేవ, దూర దేశగమనం, అధిక ధనవ్యయము, బంధుమిత్రుల కుటుంబం కొరకు శ్రమ చికాకులు కల్గును.

**అక్టోబరు :** సంతాన విషయమై ఇబ్బందులు, శ్రమతో కార్యసాధన, అధిక ధనవ్యయమై నప్పటికిన్ని వృత్తిలో అనుకూలత, అధికార సహాయ సంపత్తులు, కుటుంబ సౌఖ్యం, పూర్వ పరిచయాల్లో ఇబ్బందులుంటాయి.


**నవంబరు:** శక్తికి మించిన పనులచే తలవని తలంపుగా అవమానములు, కార్య విలంబం, అధికార ఆగ్రహం, వృత్తి ఉద్యోగాదులలో శ్రమ, అధికారుల వలన చిక్కులు, అధిక ధన వ్యయము, తరచు వివాదములు కల్గును. ఓర్పు సహన వైఖరి మీకు శ్రీరామరక్ష కాగలదు.

**డిశంబరు:** కళత్ర సౌఖ్యము, బంధుమిత్రుల వలన స్వల్ప ఇబ్బందులు, అధిక ధన వ్యయముతో కార్యసాధన, అధికారుల నిరాసక్తత, కఠోర సంభాషణతో కొన్ని వివాదములు ఏర్పడిననూ వ్యవహారములు మధ్యవర్తిత్వముచే పరిష్కరించబడతాయి.

**జనవరి :** అగ్నిభయము, వాహన ప్రమాదములు, మానసిక చికాకులు, తద్రీత్య ధనవ్యయము, శుభ సంబంధ కార్యక్రమాలు ఆలస్యము. అధికారులతో స్నేహము, వృత్తి వ్యవహారాదుల్లో మార్గదర్శకత్వమును మీకు ఉపకరిస్తాయి.

**ఫిబ్రవరి :** బంధు మిత్ర సమాగమము, అధికార ప్రాపకం, శుభ సంబంధ కార్యక్రమాలలో పాల్గనుట, వృత్తిలో అనుకూలత, కుటుంబ సౌఖ్యం, భూగృహ ప్రయత్నములలో సాఫల్యత, శతృజయము, అనుకూలమైన ఆదాయము కల్గును.

**మార్చి :** శతృజయము, ప్రోత్సాహకరమైన ఆదాయం, పట్టుదలలో మంచి అభివృద్ధి నొందుట, బంధుమిత్ర సమాగమం, కుటుంబ సుఖ సంతోషాదులు, అధికార అండదండలు, నూతన వస్తు సేకరణ, ధనము వ్యయము చేయవలసి వచ్చును.



# సింహరాశి

**ఆదాయం : 2** **రాజపూజ్యం: 2**
**వ్యయం : 14** **అవమానం: 2**
**(మఘ 1, 2, 3, 4 పుబ్బ 1,2,3,4 ఉత్తర 1 పాదం వరకు)**

ఈ రాశివారికి గురుడు మే 1 వరకు భాగ్యస్థానమున రజితమూర్తి తదాది ఆ వత్సరాంతం దశమ స్థానమున సువర్ణమూర్తి. ఈ సంవత్సరమంతయూ శని సప్తమ స్థానమున లోహమూర్తి మరియు ఈ సంవత్సరమంతయూ రాహువు అష్టమ స్థానమున కేతువు ద్వితీయ స్థానమున తామ్రమూర్తులుగా నుండెదరు.

ఈ రాశి వార్కి సంవత్సర ప్రారంభములో భూగృహ లాభములు, ప్రయత్న సాఫల్యత ఆనందము కలుగజేయును. ఎంతో శ్రమించి అవసరమునకు మించిన దైననూ సాధించుటకు అధిక వ్యయము చేయుదురు. బంధువులతో కలసి మెలసియుండుట. దూరదేశ గమనము ప్రకృతి ప్రదేశ సందర్శన జరుగును. స్త్రీ పురుషులతో కలివిడిగా నుందురు. ప్రతీ విషయమునకు అధిక శ్రమచేతనే కార్యసాధన కల్గుతుంది. కొన్ని సందర్భాలలో మీ వ్యక్తిగత పనులకు తోడుగా ఇతరులవి కూడా మీరు భుజాన వేసుకోవలసి వస్తుంది. వృత్తి ఉద్యోగాదులలో అలసట, నిత్య ప్రయాణములు స్వల్పకాల వ్యవధి రుణ సేకరణ చేయవలసి వస్తుంది. చతుష్పాద జంతువులతో భీతి కల్గును. ఆరోగ్య విషయమై ప్రత్యేక శ్రద్ధ అవసరం. అంతఃకలహాలు మనో వ్యధకు గురిజేయును. అధికార (ప్రభుత్వ) పనులు తీవ్ర జాప్యమగును. కొన్ని సందర్భములలో ఎక్కువ ఆందోళనలను గురికావలసి వచ్చును. మనో నిబ్బరము ప్రధానము రాజకీయ పరమైన ప్రయత్నములు పెద్దగా ఉపకరించవు. వ్యాపార వాణిజ్య వర్గాల వార్కి పెట్టుబడులు అధికమగును. అధికార వేధింపులు బాధించును. విద్యార్థులు అధిక శ్రద్ధ వహించాలి. సామాన్య ఫలితములు కల్గుతాయి. విదేశీ విద్యా ప్రయత్నములు ఒకటికి రెండుమార్లు చేసినగానీ ఫలించవు. వ్యవసాయ వర్గాల వార్కి ఎదురీత స్వల్ప నష్టములతో బయటబడుదురు. యంత్ర పరికరాలు రిపేర్లు ఎక్కువ పీడిస్తాయి. ఉపాధ్యాయులు న్యాయవాదులు ఆడిటర్లు తమ వృత్తి నైపుణ్యము వాక్చాతుర్యముతో సమస్యలను అధిగమించెదరు.

యింజనీర్లు, సాంకేతిక నిపుణులు, డాక్టర్లు, ఉద్యోగులు బదిలీలు కోరుకొన్నప్పటికినీ మరొక ప్రదేశమునకు వెళ్ళక తప్పనిస్థితి. సినీ చిత్ర పరిశ్రమ వార్కి దీర్ఘకాలిక ప్రాజెక్టులు జాప్యముగా కొనసాగుతాయి. కార్మిక వర్గాల వార్కి స్వల్ప వేతన వృద్ధి, కుటుంబ ఖర్చులు పెరుగుటచే వాటి ప్రభావము కనబడదు.

వీరికి గురు, శని రాహుగ్రహ శాంతులు తరచు జరుపుకొనుటచే దుష్ట ఫలితములు తొలగి సత్ఫలితములను పొందగలరు. వీరికి ఆది, సోమవారములు 1, 10, 19, 2, 11, 20 తేదీలు యోగప్రదములు. ఆయా తేదీలు ఆయా వారములు కలసిన మరింత శుభ ఫలములనిచ్చును.

**ఏప్రియల్ :** పెద్దలపట్ల, అధికారులపట్ల శ్రద్ధాభక్తులతో వ్యవహరించుటవలన మంచి మేలు జరుగుతుంది. ఆర్థిక సంబంధమైన వ్యవహారాల్లో ఇతరుల జోక్యం మంచిది కాదు. అనారోగ్య పరిస్థితులు అప్పుడప్పుడు తలెత్తుతాయి.

**మే :** స్త్రీ సహాయం, అధికార అనుగ్రహం, కుటుంబ సౌఖ్యము, వృత్తిలో అధిక శ్రమచే స్వల్ప ఆరోగ్య భంగము, బంధుమిత్రుల తోడ్పాటు, భవిష్యత్తుకు మంచి మార్గము ఏర్పరచుకొను ప్రయత్న రూప కల్పన, ఋణ విమోచనములు కల్గును.

**జూన్ :** అధికార అనుగ్రహము, కీర్తి ప్రతిష్ఠలు, కుటుంబ సౌఖ్యములతో మంచి ఫలితాలు పొందుతారు. భవిష్యత్తు ఆశాజనకంగా ఉంటుంది. కానీ ఆదాయ వ్యయ విషయాలలో తగు జాగ్రత్తగా ఉండుట, ఆత్మపరిశీలన యుక్తము.

**జూలై :** వృత్తి ఉద్యోగాదులలో సంతృప్తికరమైన ఆదాయం, అధికార మన్నన సంఘ గౌరవాదులు, కుటుంబ సుఖ సంతోషాదులు, మైత్రీలాభం-దూరప్రయాణాలవల న అనుకూల ఫలితాలు, పూర్వ పరిచయాలవలన మంచి ఫలితాలు కల్గుతాయి.

**ఆగష్టు :** స్వశరీర కుటుంబ అనారోగ్యములు, అధికార అనుగ్రహముతో కార్యానుకూలత, నిర్లక్ష్య ధోరణితో తరచు వివాదములు, పెద్దల ఆగ్రహము, స్థానచలనము, చరస్థిర ఆస్తులకు సంబంధించిన వ్యవహారములలో మార్పులు కల్గుతాయి.

**సెప్టెంబరు:** నిరంతర శ్రమ, చికాకులు, అధిక ధన వ్యయము, నిరాశ నిస్పృహలతో కాలం గడపవలసి వచ్చును. పరాధీనత, పరద్రవ్యసేకరణ వంటివి మంచివి కావు. ఆత్మీయులను తక్క మిగిలిన వారితో తగు మాత్రంగా ఉండుట అవసరం.

**అక్టోబరు :** శారీరక మానసిక శ్రమ చికాకులు, అధిక ధన వ్యయాలు, పరుష పదజాలముతో బంధుమిత్రుల నిరాదరణ, అధికార సహాయం కొంతవరకు ఉపశమనం కల్గును. వృత్తిలో ఆదరణ, దూరప్రయాణాలవలన అధిక శ్రమ నొందుతురు.

**నవంబరు:** బంధుమిత్ర సమాగము, ఆదాయమునకు తగిన ఖర్చులు, అధికారులను నమ్ముటవలన అనుకోని చికాకులు, పెద్దలతో తరచు అభిప్రాయబేధాలు, దూరప్రయాణాలకు వెళ్ళవలసి వచ్చుటచే శ్రమ ఇబ్బందులు కల్గుతాయి.

**డిసెంబరు :** అధికారపరమైన నిరాదరణ చిక్కులు - పరాధీనత, ఋణ సేకరణ, ఋణదాతల వత్తిడి, అస్థిరమైన నిర్ణయములు యిబ్బందులకు గురిచేయును. దూర బంధువుల వియోగము, భూగృహాది విషయములలో మోసగింపబడుట జరుగును.

**జనవరి :** తరచు స్త్రీవివాదము, అధిక ధనవ్యయము, కుటుంబ సుఖసంతోషాదులకు ధన వ్యయము చేయుట, పెట్టుబడులు, శ్రమ, బంధుమిత్రులవలన, పూర్వపు పరిచయములు ఇబ్బందులు, అధికార ప్రాపకంతో కొంత ఉపశమనం కల్గుతుంది.

**ఫిబ్రవరి :** కళత్ర విషయమై చికాకులు, మిత్ర సహాయము ఉన్నప్పటికినీ బంధువులు నిరాదరణ, శతృభావముతో వివాదములు, ఆర్థిక అసమానతలు, అనాలోచన కార్యక్రమములలో పాల్గని ఇబ్బందులకు గురి అగుదురు.

**మార్చి :** కుటుంబ సుఖ సంతోషాదులు, వృత్తిలో సామాన్యమైన ఆదాయం, ఈర్ష్యా ద్వేష పరులైన వ్యక్తుల సంబంధముచే ఆకస్మిక చికాకులు అప్పుడప్పుడు కల్గుతాయి. అధికారుల అనుకూలతలు, స్త్రీసహాయముతో ఊరట కల్గును.



# కన్యారాశి

**ఆదాయం : 5** **రాజపూజ్యం : 5**

**వ్యయం : 5** **అవమానం : 2**

**(ఉత్తర 2,3,4 హస్త 1,2,3,4 చిత్త 1,2 పాదముల వరకు)**

ఈ రాశి వారికి గురుడు మే 1 వరకు అష్టమ స్థానమున లోహమూర్తి తదాది ఆవత్సరాంతం భాగ్య స్థానమున రజితమూర్తి. ఈ సంవత్సరమంతయూ శని షష్ఠమ స్థానమున తామ్రమూర్తి, ఈ వత్సరమంతయూ రాహువు సప్తమ స్థానమున కేతువు జన్మ స్థానమున రజితమూర్తులుగా నుండెదరు.

ఈ రాశివార్కి సంవత్సర ప్రారంభము కొంత ఒడిదుడుకులను తట్టుకొని వెనువెంటనే శుభ ఫలితములను పొందుదురు. నిత్యం వత్తిడితో కూడిన జీవనం అధిక ప్రయాణములు చేయవలసి వచ్చును. ఆర్థికపరమైన విషయాలలో కొంత వెసులుబాటు కల్గును. వృత్తిపై ఏకాగ్రతకోసం ఎంత ప్రయత్నించినా బహుకష్టతరమగును. గృహనిర్మాణ ప్రయత్నములు ఫలించును. సమాజంలో గౌరవ ప్రతిష్ఠలు, ఆదాయ వనరులు వృద్ధి చెందును. వీరు అత్యధికముగా స్నేహితులు మరియు దగ్గర బంధువులతో సన్నిహితముగా మెలుగుదురు. కొన్ని సందర్భములలో భార్యా పుత్రులతో ఘర్షణ వాతావరణము ఏర్పడును. కుటుంబ వ్యవహారముల పట్ల ఓర్పు అవసరము. స్త్రీ సౌఖ్యము, కోర్టు వ్యవహారములలో అధిక ధన వ్యయము చేయవలసి వస్తుంది. అంతిమముగా సంవత్సర మధ్య కాలము నుండీ ధర్మము న్యాయము మీ పక్షముగా నుండి జయము కల్గును. ఉద్యోగ రీత్యా స్థాన చలనములు తప్పకపోవచ్చును. ఉదర జీర్ణ సంబంధమైన అనారోగ్యముల పట్ల జాగ్రత్త వహించాలి. ఆకస్మికముగా ఋణసేకరణ చేయవలసి వచ్చును. ధార్మిక విషయములపట్ల సానుకూల ధోరణి ఉండును. వ్యాపార వాణిజ్య వర్గాల వార్కి మిశ్రమ పరిస్థితులు క్రొత్త భాగస్వాములపట్ల ఆచితూచి వ్యవహరించాలి. నమ్మకమైన రంగములలో మాత్రమే పెట్టుబడులు పెట్టుట మంచిది. కొన్ని సందర్భములలో ఊహించని ఫలితములు జరుగును. వ్యవసాయ వర్గాల వార్కి దిగుబడులు ఆశాజనకము. ధరల వ్యత్యాసము, ప్రకృతి వైపరీత్యాలతో సామాన్య లాభములు పొందును. విద్యార్థులు దృష్టితో చదువవలెను. పూర్తి సమయము కేటాయించక చివరి నిమిషములలో ప్రయాసపడవలసి వస్తుంది. ఉపాధ్యాయులు, న్యాయవాదులు, ఆడిటర్లు కొంత వృత్తిరీత్యా గంభీరముగా వ్యవహరిస్తారు. ప్రతివాదులు ఎక్కువయై శతృవృద్ధి పెరుగును. యింజనీర్లు, సాంకేతిక నిపుణులు ఉన్నత ప్రతిభ కనబరచి పై అధికారుల మన్ననలు పొందును. విదేశీ వ్యవహారములు సంవత్సర మధ్యకాలములో నెరవేరును. సినీ చిత్ర పరిశ్రమల వార్కి చిత్ర విచిత్ర సంఘటనలు అవకాశములు పెరుగును. రాజకీయ వ్యవహారాదులలో ఆదిలో కొంత యిబ్బందులు ప్రతిఘటనలు ఉన్నప్పటికినీ సార్వత్రిక ఎన్నికల తర్వాత పరోక్ష పదవీ లాభములు కల్గును. శ్రామిక వర్గాల వార్కి అగ్నిభయములు ఆరోగ్యము కొరకు శ్రమించవలసి వస్తుంది. వేతన వృద్ధితో కొంత ఉపశమనము లభించును. వీరికి రాహుకేతు గ్రహ పూజలు, లలితా చండీ పారాయణ తరచూ జరుపుకొనుటచే కొన్ని దుష్ఫలితములు తొలగి సత్ఫలితములను పొందగలరు. వీరికి 3, 5, 8, 12, 14, 24 తేదీలు గురు శని బుధ వారము లు యోగ ప్రదములు. ఆయా తేదీలు వారములు కలసిన మరింత శుభప్రదముగా నుండును.

**ఏప్రియల్:** పట్టుదలతో సాధించాలనే ప్రయత్నాలు ప్రతివిషయంలో పనికిరావు. పట్టువిడుపు ధోరణి సమయస్ఫూర్తి అవసరమనే విషయాన్ని గుర్తించగల్గుతారు. అధికార వర్గాల తో ఇబ్బందులెదురౌతాయి. బంధుమిత్రులతో జాగ్రత్తగా ఉండుట శ్రేయస్కరం.

**మే :** కుటుంబ సుఖ సంతోషాదులు, వ్యవహారానుకూలత, వృత్తిలో అభివృద్ధి తగిన ఆదరణ, అందరికీ తలలో నాల్కవలె మెలిగే ధోరణి బంగారమునకు తావి అబ్బి నట్లు అభివృద్ధికి దోహదం చేస్తుంది. అధికారులవలన కొన్ని ఇబ్బందులు కల్గును.

**జూన్ :** ఈ నెల పూర్వార్ధములో సామాన్య ఫలితములు కల్గిననూ ఉత్తరార్ధమందు అధిక ఇబ్బందులు, ధన వ్యయము, శతృభీతి, పరస్పర కలహములు, అధికార భయము, దూరబంధువులకు ఇబ్బందులు దూరప్రయాణాల వలన చికాకులు ఏర్పడతాయి.

**జూలై :** ప్రతి విషయంలో మందత్వము, అధిక ధన వ్యయము, చికాకులు, శతృభీతి, ఋణ సేకరణ, ఆరోగ్యపరమైన ఇబ్బందులు, స్త్రీల పట్ల అప్రమత్తముగా ఉండవలెను. లేనిచో తరచు వేధింపులు, నిరాశా నిస్పృహలకు దారితీయును.

**ఆగస్టు :** క్రమక్రమముగా ఆర్థిక పరిస్థితులలో మెరుగుదల, శతృజయం, ఋణ విమోచనం, బంధుమిత్రులతో సఖ్యత, అధికారుల అనుగ్రహం, వృత్తిలో ప్రోత్సాహం అప్పుడ ప్పుడు అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికినీ ధైర్యముతో ముందుకు సాగిపోగలరు.

**సెప్టెంబరు:** అధిక ధన వ్యయము, శ్రమ ధనవ్యయముతో కార్యానుకూలత, వినోద విలాసకరమైన కార్యక్రమములకు ఆటంకములు, బంధుమిత్రులతో మనస్పర్ధలు, వృత్తి ఉద్యోగాదులలో శ్రమతో కూడిన ఇబ్బందులు కల్గును.

**అక్టోబరు:** మీ నైపుణ్యత, తెలివితేటలు ప్రస్తుతానికి మీకు ఉపకరించవు. పెద్దల సలహా సంప్రదింపులు కష్టాల కడలిలో నుంచి బయటకు తేగలవు - దైవారాధన చేయుట కూడ ప్రస్తుతానికి పరిస్తితి మెరుగుదలకు ఉపయోగపడుతుంది.


**నవంబరు:** అధికారుల సహాయంతో కార్యానుకూలత ధైర్యము, పట్టుదలతో వృత్తిలో మెరుగుదల, కుటుంబ సౌఖ్యము, వినోద విలాస కార్యక్రమములకు కొంత ధన వ్యయము, ప్రశాంతత చేకూరి ఆర్థిక పరిస్థితి సామాన్యము.

**డిసెంబరు :** నూతన ప్రయత్నములకు అవరోధములు ఆదాయము బాగుగా నున్ననూ తగిన వ్యయ ప్రయాసలు, శతృభీతి, స్త్రీ వివాదము, వ్యవహారాదుల యందు స్థంభన అధికార అనుగ్రహము, మిత్ర సహాయము వలన కొంతవరకు సంతృప్తి కలుగును.

**జనవరి :** సంతాన విషయమైన చిక్కులు, అధిక ధనవ్యయము, స్త్రీ విషయంలో విపరీత ఫలితములు, అధికారుల వత్తిళ్ళు, దూరప్రయాణాలచే ఆశాభంగం, ప్రతి విషయం లో నిరాశ నిస్పృహ వెన్నంటుతాయి.

**ఫిబ్రవరి :** నేత్ర సంబంధమైన, ఉష్ణ సంబంధమైన అనారోగ్యములు అధికారులతో యిబ్బం దులు - మిత్ర బేధము, తరచూ భిన్న వైఖరితో ఎవరికీ అంతుబట్టని సలహా సంప్రదింపులు లేక నెలాఖరున కొన్ని చికాకులను ఎదుర్కొనవలసి వచ్చును.

**మార్చి :** అధిక పెట్టుబడులు, అధిక శ్రమచే ఫలితము, దూరప్రయాణాల వలన అలసట, స్వల్ప ఫలితములు సోదర, భూగృహ సంబంధ విషయములలో ఇబ్బందులు అధికారుల వత్తిళ్లు, కళత్రముతో వాదప్రతివాదనలు తరచు కల్గుతాయి.



# తులారాశి

**ఆదాయం : 2** | **రాజపూజ్యం : 1**

**వ్యయం : 8** | **అవమానం : 5**

**(చిత్త 3,4 స్వాతి 1, 2, 3, 4 విశాఖ 1, 2, 3 పాదముల వరకు)**

ఈ రాశి వారికి గురుడు మే 1 వరకు సప్తమ స్థానమున తామ్రమూర్తి తదాది ఆ వత్సరాంతం అష్టమ స్థానమున లోహమూర్తి ఈ సంవత్సరమంతయూ శని పంచమ స్థానమున రజితమూర్తి మరియు ఈ సంవత్సరమంతయూ రాహువు షష్ఠమ స్థానమున కేతువు ద్వాదశ స్థానమున లోహమూర్తులుగా నుండెదరు.

ఈ రాశి వార్కి గతముతో పోలిస్తే కొంత పరీక్షాకాలము. ఆదాయాభివృద్ధి నిత్యము వృత్తిరీత్యా అనేకమందితో కలయుట, వృథా ప్రయత్నములకు ఎక్కువ ఖర్చుపెట్టుట భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులకు గురిజేయును. ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులతో మిత్రత్వమునకు ఎక్కువగా ప్రయత్నించెదరు. సోదరులు మరియు దాయాదులతో వ్యవహారములు జఠిలమగును. సాధ్యమైనంతవరకు ఓర్పుగా పరిష్కరించు కోవటం ఉత్తమం. స్త్రీలతో కలసి ప్రయాణములు జాగ్రత్తగా వ్యవహరించవలెను. పెద్దలు, అధికారులతో సమన్వయము అవసరము. వాద ప్రతివాదములు నష్టమును కలుగజేస్తాయి. కుటుంబపరమైన ఖర్చులు అధికమగును. స్థితికి మించిన గాంభీర్యాలు ఉన్నతస్థాయి స్నేహాల వలన కలతలు కష్టాలు కలుగజేయును. సాహస క్రీడలు పనికిరావు. విరోధ భావములతో నిష్ఠూరములను ఎదుర్కొనెదరు. ఉదారత, ఉదాసీనతతో మీకు ఉన్న సమయాన్ని ఇతరులకు అధిక సమయము కేటాయించెదరు. సహాయ సహకారములు చేయుదురు. పశుసంపద వృద్ధి చేయుదురు. భూగృహ వ్యవసాయముపట్ల ప్రత్యేక దృష్టి పెడుదురు. వ్యాపార వాణిజ్య వర్గాల వారు దూరదృష్టితో సాహసోపేతముగా పెట్టుబడులు పెట్టి వ్యాపార విస్తరణలు చేయును. విద్యార్థులు సాధారణ ప్రతిభ కనబరిచెదరు. వ్యవసాయ వర్గాల వార్కి మొదటి పంట కంటే రెండవ పంట కలసివస్తుంది. అపరాలు, వాణిజ్య, ఉదాయన పంటలపై ఆదాయము పెరుగును. ఉపాధ్యాయులు, ప్లీడర్లు, ఆడిటర్లు తమ వృత్తిలో ఎదుగుదలకు ప్రయత్నించెదరు. సామాజిక గుర్తింపు కొరకు ప్రాకులాడుదురు.

డాక్టర్లు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు తమ ఉద్యోగముల భద్రతపై వత్తిడిపడుదురు. ఉన్నతాధికారులతో నిరంతరము ఘర్షణ వైఖరి బాధించును. సినీ చిత్రపరిశ్రమలకు చెందిన వారు కళాకారులు సాధారణ ప్రతిభతో స్వల్పకాలిక అవకాశములు లభించును. రాజకీయ వ్యవహారములు తాత్కాలిక ప్రయోజనము తప్ప పదవీ యోగములు తక్కువ. శ్రామికవర్గాల వార్కి పదోన్నతులలో జాప్యము కుటుంబ కలహములు కొంత బాధించును. వేతనములు స్వల్పముగా పెరుగును.

వీరు ఈ సంవత్సరము గురు, శని గ్రహ శాంతులు చేయుటవలన కొంతవరకు దుష్ఫలితములు తొలగి శుభ ఫలితములు పొందుదురు. వీరు 4, 6, 7, 13, 15, 22, 24, 25 తేదీలు శుక్ర, ఆదివారములు యోగప్రదములు. ఆయా తేదీలు, ఆయా వారములు కలసిన మరింత శుభప్రదముగా నుండును.

**ఏప్రియల్:** ఈ నెల పూర్వార్థములో శుభ సంబంధ కార్యక్రమాలలో పాల్గనుట, బంధుమిత్రుల తోడ్పాటు, కుటుంబ సౌఖ్యం, వ్యవహారాదులలో చురుకుదనము కల్గును. ఉత్తరార్థమందు కొన్ని చిక్కులు, శ్రమ, ధన వ్యయము కల్గును.

**మే :** ఆదాయ వనరులలో స్థంభన తద్రీత్యా ఆర్థిక ఇబ్బందులు, బంధుమిత్రుల సహాయము వలన పరిస్థితులను అనుకూలముగా మార్చుకొనుట, సుదూర ప్రాంతముల నుండి ఊహించని సహాయం, అధికారులతో సహన వైఖరిని అవలంబింతురు.

**జూన్ :** కుటుంబ సుఖసంతోషాదులు, వ్యవహారాదుల యందు చురుకుదనము, అధికార అండదండలతో కార్యానుకూలత, సంఘ గౌరవాదులు, బంధుమిత్ర సమాదరణ, వాహన సౌఖ్యము కల్గును. పరిస్థితులలో ఉన్నతమైన మార్పులు, ఉద్యోగులకు స్థానచలనము కల్గును.

**జూలై :** కుటుంబ అనారోగ్యములు ఔషధసేవ, శ్రమ త్రిప్పుట, దూర ప్రయాణముల వలన అధిక ధన వ్యయము, అధికారుల ప్రశ్నాత్మక వైఖరి మిమ్ములను ఇబ్బందులకు అనాలోచినత కార్యక్రమములకు అధిక శ్రమ, నిరంతర ఆలోచనలు కల్గును.

**ఆగష్టు :** ఆత్మస్థైర్యము, మొండి వైఖరితో నూతన ప్రయత్నములకు కొంత మేర మార్గము సుగమము అగును. బంధుమిత్ర బేధములు, భూగృహ ప్రయత్నములకు అనుకూలమైన పరిస్థితులు, సంతానము కొరకు కొంత ధన వ్యయము చేయవచ్చును.

**సెప్టెంబరు:** ఆర్థిక పరిస్థితులలో మెరుగుదల, వృత్తిలో ఆకర్షణీయమైన పరిస్థితులు, నేత్ర సంబంధమైన ఇబ్బందులు, కళత్ర వివాదములు, అధికార మైత్రితో వృత్తిలో సహాయకర వాతావరణమును సృష్టించుట జరుగును.

**అక్టోబరు:** కుటుంబ సౌఖ్యము, వ్యవహారాదుల యందు చురుకుదనము, అధికార అండదండలతో కార్యానుకూలత, బంధుమిత్ర సమాదరణ, వ్యక్తిగత విషయములలో ఇతరుల జోక్యముచే స్వల్ప వివాదములకు దారి తీయును.


**నవంబర్ :** చురుకైన వాక్చాతుర్యము కఠోర సంభాషణలతో ఎదుట వారిని ఇబ్బందికి గురి చేయుదురు. స్పెక్యులేషన్ లాటరీల వలన లాభములు, అధికార సహాయముతో వ్యవహార జయము, వృత్తిలో ఆకస్మిక పెట్టుబడులు పెట్టవలసి వచ్చును.

**డిసెంబరు:** స్వశరీర కుటుంబ ఆరోగ్యములలో మెరుగుదల, బంధుమిత్రుల తోడ్పాటుచే కొంత ఊరట, వృత్తిలో అధిక శ్రమ, దీర్ఘకాలిక వివాదములు పరిష్కారము, వాహన సౌఖ్యము, సోదర పూర్వక సహాయము లభించును.

**జనవరి :** శతృజయము, ఆర్థికాభివృద్ధి ఉన్నప్పటికి శారీరక, మానసిక శ్రమలు తద్రీత్యా స్వల్ప ఆరోగ్య భంగము, బంధుమిత్ర సమాగమము, వాహన సౌఖ్యము, స్త్రీ సహాయము అధికార సహవాసముచే వృత్తిలో ప్రమోషన్లు కల్గును.

**ఫిబ్రవరి :** వృత్తి ఉద్యోగాదులలో సంఘ గౌరవాలతో పాటు ఆర్థికాభివృద్ధి కల్గును. అధికార సహవాసము కార్యానుకూలతకు మూలము కాగలదు. స్వీయ ఆలోచనల కంటే అనుభవజ్ఞుల బాటను అనుసరించుట ప్రస్తుతం అవసరం.

**మార్చి :** సంఘ గౌరవాదులు, వృత్తి ఉద్యోగాదులలో ప్రశంశాత్మకమైన పనితీరు, అధికారం వలన దూర ప్రయాణముల వలన అనుకూలత, కుటుంబ సౌఖ్యము ఆహ్లాద జనకమైన పరిస్థితులు, భూగృహాది ప్రయత్నములలో ఇంచుక మందత్వము కల్గును.



# వృశ్చికరాశి

**ఆదాయం : 8** **రాజపూజ్యం : 4**

**వ్యయం : 14** **అవమానం : 5**

**(విశాఖ 4, అనూరాధ 1, 2, 3, 4 జ్యేష్ఠ 1,2,3,4 పాదముల వరకు)**

ఈ రాశి వారికి గురుడు మే 1 వరకు షష్ఠమ స్థానమున సువర్ణమూర్తి తదాది ఆ వత్సరాంతము సప్తమ స్థానమున తామ్రమూర్తి ఈ సంవత్సరమంతయూ చతుర్థ స్థానమున సువర్ణమూర్తి మరియు ఈ సంవత్సరమంతయూ రాహువు పంచమ స్థానమున కేతువు ఏకాదశ స్థానమున తామ్రమూర్తులుగా నుండెదరు.

ఈ రాశివార్కి ఆరంభము కొంత ప్రతిబంధకములు శారీరక శ్రమ, ఆర్థిక స్థంభన ఉన్నప్పటికినీ తలంచిన పనులు స్వల్ప ఆలశ్యముతో నెరవేరును. లక్ష్యసాధనకు నిరంతరము కృషి చేయుదురు. పెద్దలపట్ల విధేయత వారి ఆశీస్సులు మీకు లభిస్తాయి. భూగృహాది ప్రయత్నములు హెచ్చు ధరకైననూ స్వంతము చేసుకొంటారు. కొన్ని సందర్భాలలో భార్యా పుత్రులతో సైతం భావ వైరుధ్యాలు కలుగు సూచనలు కలవు. జాగ్రత్తలు వహించాలి. స్నేహితులు మరియు భాగస్వాముల కొరకు ఎక్కువగా శ్రమిస్తారు. సంవత్సర మధ్య కాలములో ఉద్యోగులకు అనుకూల స్థాన చలనములు, ప్రమోషన్లు సిద్ధించును. తీర్థయాత్రా సందర్శనము మానసిక ప్రశాంతతను చేకూర్చును. వ్యవహారములు జాప్యముగా సాగును. ఆరోగ్యపరమైన విషయాలకు తగు ప్రాధాన్యతనిస్తారు. సంతృప్తి వుంటుంది. సమాజంలో మీకు తగు గుర్తింపు లభిస్తుంది. కుటుంబములో సంతానము కల్గును. వ్యాపార వాణిజ్య వర్గాల వార్కి గతములో పెట్టిన పెట్టుబడులు స్వల్పకాల వ్యాపారములు లాభిస్తాయి. వ్యవసాయ దారులకు రెండు పంటల యందు సరియైన దిగుబడులు ధరలు కలసివస్తాయి. యాంత్రిక లాభము కల్గును. విద్యార్థులు కొన్ని ప్రత్యేక అంశములపట్ల నిర్లక్ష్య వైఖరి అవలంభించుటచే ఆశించిన ఫలితముల కంటే దిగువ నుంటారు. విదేశీ విద్యా అవకాశములు శ్రమచే నెరవేరును. ఉపాధ్యాయులు, న్యాయవాదులు, ఆడిటర్లు ప్రశంసాత్మకముగా వ్యవహరించి గుర్తింపు లభించును. పదోన్నతి తదితర లాభములు కల్గును. ఇంజనీర్లు, డాక్టర్లు, సాంకేతిక నిపుణులు స్థాన చలనముతో కూడిన పదోన్నతి మరియు వృత్తిలో అభివృద్ధి కల్గును. సినీ చిత్ర పరిశ్రమల వారు కళాకారులు అవకాశములు మరియు వాటి అమలుకు తీవ్ర కృషి చేయుదురు. రాజకీయ వర్గాల వార్కి శ్రమకు తగ్గ గౌరవం గుర్తింపు లభించును. శ్రామిక వర్గాల వార్కి వేతన లాభములు పదోన్నతి గుర్తింపు లభించును.

ఈ సంవత్సరము వీరు తరచు శని గ్రహ శాంతి జరుపుట, ఈశ్వరారాధన ఉత్తమము. హనుమాన్‌చాలీసా పారయణ, సుందరాకాండ పారాయణ చేయుట కూడా అనుకూల ఫలితముల నిచ్చును. వీరికి 3, 4, 12, 13, 21, 22 తేదీలు, గురు, మంగళ వారములు యోగప్రదము. ఆయా తేదీలు ఈ వారములు కలసిన మరింత శుభప్రదముగా నుండును.

**ఏప్రియల్ :** కుటుంబ సౌఖ్యం, వృత్తి ఉద్యోగాదులలో ప్రోత్సాహకరమైన పరిస్థితులు, సంఘ గౌరవాదులు ఆర్థిక వెసులుబాటు, నష్టద్రవ్య ప్రాప్తి, కుటుంబ ఆరోగ్యములలో మెరుగుదల, బంధుమిత్రులతో సఖ్యతలు కలుగును.

**మే :** ఆర్థికపరమైన ఇబ్బందులు, ప్రయాణ పరమైన చికాకులు, కుటుంబ అనారోగ్యములు, అధికార పరమైన ఇబ్బందులు, బంధుమిత్ర సహాయముచే కొంత ఊరట, సంఘ గౌరవాదుల కోసం అధిక ధనవ్యయము చేయుదురు.

**జూన్ :** స్వశరీర కుటుంబ అనారోగ్యములు ఔషధ సేవ, శ్రమ త్రిప్పుట, దూరప్రయాణముల వలన అలసట, ఇబ్బందులు, అనవసరపు ఖర్చులు, నిరంతరం ఆలోచన, కళత్ర విరోధములు, పైవాళ్ళతో ఇబ్బందులు, ఆధిక్యత లోపించుట కల్గును.

**జూలై :** అధిక ధన వ్యయము, శ్రమ ధనవ్యయముతో కార్యానుకూలత, వినోద విలాసకరమైన కార్యక్రమములకు ఆటంకములు, బంధుమిత్రులతో మనస్పర్థలు, వృత్తి ఉద్యోగాదులలో శ్రమతో కూడిన ఇబ్బందులు కల్గును.

**ఆగస్టు :** బంధుమిత్ర సమాదరణ, వినోద విలాస వస్తుసేకరణ, వృత్తిలో అభివృద్ధి, స్థాన చలనముల వలన లాభములు, పూర్వ పరిచయముల వలన అనుకూలతలు, దీర్ఘకాలిక వ్యవహారాదులలో జయము, ప్రజోపయోగ కార్యక్రమములకు సహాయపడుట జరుగును.

**సెప్టెంబరు:** నెల మధ్య భాగము వరకు వృత్తిలో అభివృద్ధి, అధికార పరమైన అనుకూలతలు వ్యవహార జయము, మొ॥లగు శుభఫలితములు కన్పించి క్రమంగా కొన్ని యిబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొనవచ్చును.

**అక్టోబరు :** ఆర్థికపరమైన అనుకూలతలు, అధికార సహాయంచే కార్యానుకూలత, మైత్రీ లాభం, ప్రయాణ పర అనుకూలతలు, బంధుమిత్రులయందాధిక్యత, పితృ వర్గీ యులకు యిబ్బందులు సమయానుకూల స్పందనచే వృత్తిలో స్థిరత్వము మరియు సమన్వయం సాధించెదరు.


**నవంబరు:** సంఘ గౌరవాదులతో కూడి ఆర్థిక స్వావలంబన, కుటుంబ సుఖ సంతోషాదులు, బంధుమిత్రుల యందాధిక్యత, అధికార సహవాసంతో కార్యానుకూలత, ప్రయాణాల వలన సామాన్యమైన ఫలితములు పెద్దల సహాయ సహకారములతో సంతృప్తి కల్గుతుంది.

**డిసెంబరు:** పట్టుదలతో వ్యవహరించి కార్యోన్ముఖులై విజయాన్ని ప్రతీ విషయంలో సాధిస్తారు. వినోద విలాస కార్యక్రమములలో తరచు పాల్గనుట, అధికార సహాయము వలన నూతన కార్యక్రమముల రూపకల్పన మొ॥గు శుభఫలితములు కల్గుతాయి.

**జనవరి:** శతృజయము, వృత్తిలో ప్రోత్సాహకరమైన ఆదాయము పట్టుదలతో మంచి అభివృద్ధి నొందుట కుటుంబ సుఖసంతోషాదులు, అధికార అండదండలు వస్తు సేకరణ, సంతానము కొరకు ధన వ్యయము చేయవలసి వచ్చును. శుభ కార్యాదులలో ముందంజ వేయుదురు.

**ఫిబ్రవరి:** క్రమమైన రీతిలో అభివృద్ధి, కుటుంబ సౌఖ్యం, దూరప్రయాణముల వలన అనుకూలతలు కీర్తి ప్రతిష్ఠలు, అధికార సహాయముచే జీవన పరిస్థితులలో మంచి మార్పులు వ్యవహార జయము, శుభ సంబంధ కార్యక్రమములలో పాల్గనుట జరుగును.

**మార్చి:** నూతన ప్రయత్న సాఫల్యత, భూగృహాది విషయాలలో ముందంజ, పెద్దల సహాయ సహకారం వలన వృత్తిలో అభివృద్ధి, సమస్యాత్మక విషయాలలో సమయ స్ఫూర్తితో వ్యవహరించుట వలన సంఘంలో ప్రత్యేక స్థానము ఏర్పడును.



# ధనూరాశి

**ఆదాయం : 11** **రాజపూజ్యం : 7**

**వ్యయం : 5** **అవమానం : 5**

**(మూల 1, 2,3,4 పూర్వాషాఢ 1,2, 3,4 ఉత్తరాషాఢ 1 పాదముల వరకు)**

ఈ రాశి వారికి గురుడు మే 1 వరకు పంచమ స్థానమున రజిత మూర్తి తదాది ఆ వత్సరాంతం షష్ఠమ స్థానమున రజితమూర్తి ఈ సంవత్సరమంతయూ శని తృతీయ స్థానమున లోహమూర్తి మరియు ఈ సంవత్సరమంతయూ రాహువు చతుర్ధ స్థానమున కేతువు దశమ స్థానమున సువర్ణమూర్తులుగా నుండెదరు.

ఈ రాశివారు ధైర్యంగా ప్రశాంత జీవనాన్ని అనుభవిస్తారు. మీకు ఆలోచనలు మీ ప్రయత్నములు అమలు చేస్తారు. వాటికి ఎంత ఖర్చయినా లెక్కచేయరు. ఆరోగ్యము కుదుట పడుతుంది. వృత్తి ఉద్యోగాదులలో చురుకుగా వ్యవహరిస్తారు. ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమములతో తరచుగా పాల్గొంటారు. విద్యార్థులు విదేశీ ప్రయాణములు కొంత శ్రమతో ఫలిస్తాయి. ఎక్కువగా సంఘ బలం మీకు కలసివస్తుంది. కొన్ని సందర్భాలలో బంధువులతో వైరాన్ని సైతం లెక్కజేయరు. మీ వలన ఇతరుల వ్యవహారములు పరిష్కరింపబడుతాయి. సంవత్సరాంత మందు చోర అగ్ని పీడలు ఉండవచ్చు జాగ్రత్త వహించాలి. ఉద్యోగాలు కోరిన చోట స్థాన చలనములు కలుగును. వ్యాపార వాణిజ్య వర్గాల వారు స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపారం చేసుకొంటారు. పరిమితులు తొలగి విస్తృతంగా లావాదేవీలు చేస్తారు. వ్యవసాయ వర్గాల వార్కి వాణిజ్య పంటల వలన అధిక లాభములు కల్గును. మొదటి పంట దిగుబడులు పెరుగును. విద్యార్థులు స్నేహితులు మరియు ఇతరులు మార్గదర్శనము వలన విద్య ప్రకాశవంతమగును. ఉన్నతశ్రేణి ఫలితాలు పొందుతారు. ప్లీడర్లు, ఉపాధ్యాయులు, ఆడిటర్లు తమ వృత్తి ఉద్యోగాదుల వలన బహు ప్రాచుర్యం పొందెదరు. ఇతరులచే కీర్తింపబడుదురు. సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లు, డాక్టర్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచెదరు. సేవా రంగములో విశేషముగా పాల్గొంటారు. సినీ చిత్రపరిశ్రమల వార్కి కళాకారులకు ప్రోత్సాహకరమైన పరిస్థితులు ఉంటాయి. సుదీర్ఘకాలం నడిచే ప్రాజెక్టులు చేస్తూ ఉంటారు. రాజకీయ వర్గాల వార్కి అధిక ధనవ్యయం పెట్టుబడులు మిమ్ములను కీర్తిస్తూ మీ సహాయాన్ని అర్థించేవారు పెరుగుతారు. కింగ్ మేకర్‌గా మీకు పేరు ప్రతిష్ఠలు ఉంటాయి.శ్రామిక వర్గాల వార్కి గృహావసరాలు పెట్టుబడులు పెరుగుతాయి. ఉద్యోగపరమైన వత్తిడి ఉన్నప్పటికీ యాజమాన్య సహాయ సహకారాలు ఉంటాయి. వీరు తరచు గురు రాహు గ్రహ శాంతులు జరుపుట యుక్తము. నమకపారాయణ, అమ్మవారి కుంకుమార్చన, లలితా పారాయణ మొ॥నవి దుష్ట ఫలితములను తగ్గించి మంచి ఫలితములను చేకూర్చును.

వీరికి 7, 8, 16, 17, 25, 26 తేదీలు బుధ, శని వారములు యోగప్రదములు. ఆయా తేదీలు ఆయా వారములు కలసిన మరింత శుభప్రదము.

**ఏప్రియల్ :** స్త్రీ కుటుంబ సుఖ సంతోషాదులు, భూగృహ ప్రయత్నాలలో అనుకూలత, సంఘంలో తగిన గౌరవాదులు, సంతృప్తి కరమైన ఆదరణ పూర్వక ధనాదాయము, బంధుమిత్రులతో సఖ్యత శత్రుజయము, కార్యానుకూలత కల్గును.

**మే :** పరస్పర వివాదములు, చికాకులు, స్త్రీ చికాకులు, కళత్ర పూర్వకమైన ఇబ్బందులు, అధికారులతో తగవులాట, నిరంతర శ్రమతో కూడిన ఉద్యోగ వ్యవహారములు సతమతమై అశాంతి కలుగజేయు చుండును.

**జూన్ :** శుభసంబంధ కార్యక్రమములలో పాల్గనుట, వృత్తి ఉద్యోగాదులలో ఆదరణ పూర్వక అభిమానములు, బంధువుల సఖ్యత, మిత్రుల వలన అభివృద్ధి, దూరప్రయాణాల వలన లబ్ధి అధికారుల అండదండలు కల్గి యోగించును.

**జూలై :** వృత్తి ఉద్యోగాదులలో ఆర్థికాభివృద్ధి, ఆరోగ్యాదులలో కొంత మెరుగుదల, సంతృప్తి కల్గిన స్థాన చలనము, సంఘ గౌరవాదులు, బంధుమిత్రులతో సఖ్యత వ్యవహారము జయముతో కూడిన కార్యానుకూలతయు కల్గును.

**ఆగష్టు :** స్వశరీర కుటుంబ అనారోగ్యములు దూరప్రయాణముల వలన ఇబ్బందులు, కుటుంబ పరస్పరమైన వివాదములు, అధిక ధన వ్యయము, అధికార అండదండలతో కార్యానుకూలత మిత్ర సహాయం కల్గును.

**సెప్టెంబరు:** వ్యవహారాలలో స్థంభించిన కర్యాక్రమములందు అనుకూలతలు, కుటుంబం కొరకు అధిక ధనవ్యయము, వృత్తి ఉద్యోగాదులలో సామాన్య ఫలితములు, గౌరవ ప్రతిష్ఠలు నిలకడగా అనుకూలతలు కల్గును.

**అక్టోబరు:** స్వయం ఆలోచన స్వయం ప్రతిపత్తి కొరకు ప్రయత్నంలో సాఫల్యత, దూర ప్రయాణాల వలన అనుకూలతలు, వృత్తిలో పట్టుదలతో తగిన గౌరవ ప్రతిష్ఠలతో కూడిన మంచి ఆదాయము, మిత్ర సహాయం కల్గును.


**నవంబర్:** కుటుంబ సౌఖ్యము కార్యానుకూలత, నెలాఖరున వ్యవహార జయము, బంధుమిత్రుల తోడ్పాటు, వృత్తిలో స్వల్ప శ్రమచే అనుకూలతలు, అధికార ప్రతినిధులతో సహవాసము, ఆర్థికపరమైన సమానతలు, జీవనశైలిలో మార్పులు అభివృద్ధికి మూలము కాగలవు.

**డిసెంబరు:** గృహ సంబంధమైన విషయములలో చిక్కులు, కుటుంబ పరమైన ఇబ్బందులు అప్రయత్న ధనవ్యయము, బంధుమిత్ర ద్వేషం, ఆర్థిక లోపముచే కార్యాలస్యము, అభివృద్ధికి అవరోధములు, ఋణసేకరణ తలంపు రాగలదు.

**జనవరి:** శత్రువుల జయము, శత్రుభావము లేక మిత్రుల కలయిక, కుటుంబ సుఖసంతోషాదులు భూగృహ ప్రయత్నాలు మెరుగుదల, బంధుమిత్రులతో సఖ్యత, అధికార అనుకూలతలు కల్గిన వ్యవహారము కల్గును.

**ఫిబ్రవరి:** సంఘ గౌరవాదులు, అధికార పరమైన అనుకూలతలు, వినోద విలాస కార్యక్రమము లలో శుభకార్యములలో పాల్గనుట, స్థానచలనములు, ప్రయాణముల వలన అనుకూలతలు కుటుం బ లాభములు, పట్టుదల ధైర్యముచే నూతన ప్రయత్నములకు మంచి మార్గములు కల్గును.

**మార్చి :** సంతాన సౌఖ్యము, వృత్తి వ్యాపారాదులలో అనుకూలతలు, కనిష్టులైన కుటుంబ సభ్యులతో అధిక సమస్యలు, అనాలోచిత కార్యక్రమముల వలన అప్పుడప్పుడు వివాద పూరిత సంఘటనలు కల్గును. అధికార అనుకూలతలు కల్గును.



# మకరరాశి

**ఆదాయం : 14** **రాజపూజ్యం : 3**

**వ్యయం : 14** **అవమానం : 1**

**(ఉత్తరాషాఢ 2, 3, 4 శ్రవణం 1,2,3,4 ధనిష్ఠ 1, 2 పా॥ల వరకు)**

ఈ రాశి వారికి గురుడు మే 1వరకు చతుర్థ స్థానమున లోహమూర్తి తదాది ఆ వత్సరాంతము పంచమ స్థానమున సువర్ణమూర్తి ఈ సంవత్సరమంతయూ శని ద్వితీయ స్థానమున సువర్ణమూర్తి మరియు ఈ సంవత్సరమంతయూ రాహువు తృతీయస్థానమున కేతువు భాగ్య స్థానమున రజితమూర్తులుగా నుండెదరు.

ఈ రాశి వార్కి గతముకంటే మెరుగైన పరిస్థితులు కొంత మానసిక స్థైర్యము కలుగును. ఆరోగ్యము కొంత మేరకు కుదుటపడును. ఆర్థిక స్థితిగతులు మెరుగుపడును. అడిగిన వెంటనే పనులు జరుగుట బంధువులు మిత్రుల సహాయ సహకారములు మెండుగా నుంటాయి. ఆదాయ మార్గములు పెంచుటకు ప్రయత్నిస్తారు. వివాదాస్పద విషయాలను బంధువుల వ్యవహార పరిష్కారములకు మధ్యవర్తిత్వములకు దూరముగా ఉండుట మేలు. రాజకీయ వ్యవహారములు పరపతి పెరుగును. అన్నదమ్ములతో మరియు దగ్గర కుటుంబ సభ్యులతో కొన్ని సందర్భాలలో ఘర్షణ వైఖరి నుండును. జాగ్రత్త వహించాలి. అవసరము కంటే ఎక్కువ ప్రయాణములు చేయవలసి వస్తుంది. కొన్ని సందర్భములలో మీరు ఇతరుల జోక్యం కంటే మీ స్వంత ఆలోచనలు అమలు చేస్తే మంచిది. పిత్రార్జితము మరియు ఆర్థిక వ్యవహారాలు కొంతవరకు వచ్చే అవకాశము కలదు. వ్యాపార వాణిజ్య వర్గాల వార్కి వాహనములు యంత్ర పరికరముల కొరకు అధిక వ్యయము పెట్టుబడుట చేయవలసి వస్తుంది. భవిష్యత్తు ఆశాజనకము. స్వల్ప లాభములతో బయటపడతారు. ఉద్యోగులకు స్థానచలనము, ప్రమోషన్లు సంవత్సర మధ్య భాగములో జరుగును. ఉపాధ్యాయులు, న్యాయవాదులు, ఆడిటర్లు తమ వృత్తిని సాహసోపేతంగా నడిపిస్తారు. ఎక్కువ ప్రతిబంధనములు ఉంటాయి. జాగ్రత్తగా ఉండాలి. ప్రతి విషయాన్ని ఆచితూచి వ్యవహరించాలి. డాక్టర్లు ఇంజనీర్లు సాంకేతిక నిపుణులు తమ ఉద్యోగ భద్రత పట్ల ఎక్కువ దృష్టి పెడుదురు. విదేశీ ప్రయాణములు కొంత శ్రమచే సిద్ధించును. రాజకీయ వ్యవహారములు కొంతమేరకు లాభిస్తాయి. విద్యార్థులు ఎక్కువ శ్రమపడవలసి వస్తుంది. జ్ఞాపకశక్తి పెంచుకోవలసి వుంటుంది. ఉన్నత శ్రేణి ఫలితాలు పొందుతారు. సినీ చిత్ర పరిశ్రమల వార్కి భాగస్వామ్య పక్షాలు మరియు ఫైనాన్స్ వ్యవహారాలపట్ల జాగ్రత్త అవసరం. శ్రామిక వర్గాల వార్కి యాంత్రిక లాభము, వేతనముల పెంపు జరుగును.

వీరు ఈ సంవత్సరము శని కేతు గ్రహ పూజలు, జపములు జరిపించుట, దుర్గా సహస్రనామ పారాయణ శని స్తోత్రము చదువుటచే దుష్ట ఫలితములు తొలగి మంచి ఫలితములను పొందగలరు. వీరికి 3, 4, 12, 13, 21, 22 తేదీలు గురు సోమవారములు యోగ ప్రదములు. ఆయా తేదీలు, వారములు కలసిన మరింత శుభప్రదముగా నుండును.

**ఏప్రియల్ :** ఆర్థిక పరిస్థితులలో వెసులుబాట్లు, భూగృహాది ప్రయత్నములలో మందత్వము, అధికారుల వలన వత్తిళ్ళు, కుటుంబ పరమైన అనుకూలతలు, శతృవృద్ధి, బంధుమిత్రులలో చులకన పొందుటచే మానసిక అశాంతి కల్గును.

**మే :** శుభ సంబంధ కార్యక్రమాలు, సంతృప్తికరమైన ఆదాయం, భూగృహ ప్రయత్నాలలో కొంతవరకు అనుకూలత, అధికార అండదండలు శతృజయం, దూరప్రయాణాల వలన కొన్ని ఇబ్బందులు కల్గుతాయి.

**జూన్ :** స్త్రీ విషయమైన చికాకులు, అధిక ధన వ్యయము, భూగృహ ప్రయత్నాలలో విలంబము, శతృవుల వలన చికాకులు కల్గుట, వినోదవిలాస వస్తు మూలక నష్టములు, అధికారుల ప్రమేయంతో కార్యానుకూలతకు మార్గమేర్పడును.

**జూలై :** అధికార వర్గముల వలన అనుకూలతలు, కార్యసాధన, సోదర, సోదరీ వలన లాభము, భూగృహ ప్రయత్నములలో అనుకూలతలు, బంధుమిత్రుల యందాధి కృత శతృజయము, వృత్తి ఉద్యోగాదులలో ప్రోత్సాహకరమైన పరిస్థితులుంటాయి.

**ఆగస్టు :** కఠోర నిర్ణయాలు, కఠోర సంభాషణలు చేయుటచే సంతృప్తి కరమైన ఆదాయం పొందుదురు. అధికారుల అనుగ్రహము, బంధుమిత్రుల సహాయం, వృత్తి ఉద్యోగాదుల లో గౌరవ ప్రతిష్ఠలు, కార్యానుకూలతకు మంచి అవగాహనా సోపానాలుగా ఏర్పడతాయి.

**సెప్టెంబరు:** స్వశరీర కుటుంబ అనారోగ్యములు, ఋణసేకరణ, శతృభీతి, స్థానచలన భయం – ఆందోళన, అనవసర ఖర్చులు, ఆప్త వియోగం, అసందర్భ ప్రేలాపనలు, వాదప్రతివాదములు పెచ్చుపెరిగి విరోధ భావములతో అధికులుండెదరు.

**అక్టోబరు :** కుటుంబ సౌఖ్యము, శక్తికి మించిన కార్యక్రమ సాధనతో సంఘ గౌరవాదులు, ఆర్థిక పరిస్థితుల్లో మంచి అనుకూలతలు, బంధుమిత్ర సహాయ సంపత్తులు, శతృవులు మిత్రులుగా మారుట, అధికారుల అండదండలు మొ॥గు శుభఫలిత ములు కల్గుతాయి

**నవంబరు:** క్రమేపీ దుష్ట ఫలితములు తగ్గి శుభఫలితములు ప్రారంభమగును, ఋణవిమో చనముతో సంతృప్తి, వృత్తిలో గౌరవ ప్రతిష్ఠలు, కుటుంబ బంధుమిత్ర సహాయ సంపత్తులు, అధికార వర్గాల వలన అనుకూలతలు కల్గును.

**డిసెంబర్ :** సంతాన కుటుంబ సుఖ సంతోషాదులు, మైత్రీ లాభం – వృత్తి ఉద్యోగాదుల్లో పూర్తి అనుకూలతలు, అధికార సహాయ సంపత్తులు, వినోద విలాస కార్యక్రమము లు శు భసంబంధ కార్యక్రమములలో పాల్గనుట, తద్రీత్యా అధిక ధన వ్యయము.

**జనవరి :** బంధుమిత్ర సమాగమము, ఆర్థిక పరిపుష్ఠి, వాహన సౌఖ్యము, కుటుంబ సుఖసంతోషాదులు, ఆంతరంగిక మిత్రుల సహాయం అధికార అనుగ్రహముతో కార్యానుకూలత వృత్తిలో ఆదాయాభివృద్ధి స్పెక్యులేషన్, లాటరీలలో అనుకూల తలు కల్గును.

**ఫిబ్రవరి :** కుటుంబ సౌఖ్యము, వృత్తిలో ప్రోత్సాహకరమైన ఆదాయము సహన వైఖరి వలన వ్యవహారములకు పరిష్కారములు, శతృజయము, భూగృహ ప్రయత్నము లలో చురుకుదనము, అప్రయత్న సహాయం కల్గును.

**మార్చి :** దేవతా గురు దర్శనములు, ఆర్థిక పరముగా తగిన ఖర్చులు అధికార ప్రాపకముతో కార్యాటంకములు, నూతన ప్రయత్నములకు అవరోధములు, వృత్తిలో సమానతలు వ్యవహారాదులలో స్థంభన కల్గును.



# కుంభరాశి

**ఆదాయం : 14** **రాజపూజ్యం : 6**

**వ్యయం : 14** **అవమానం : 1**

**(ధనిష్ఠ 3,4 శతభిషం 1,2,3,4 పూర్వాభాద్ర 1,2,3 పాదముల వరకు)**

ఈ రాశి వారికి మే 1వరకు గురుడు తృతీయ స్థానమున తామ్రమూర్తి తదాది ఆవత్సరాంతం చతుర్థ స్థానమున లోహమూర్తి వత్సరమంతయూ శని జన్మస్థానమున తామ్రమూర్తి మరియు ఈ వత్సరమంతయూ రాహువు ద్వితీయస్థానమున కేతువు అష్టమస్థానమున లోహమూర్తులుగా నుండెదరు.

ఈ రాశివారు సంవత్సర ఆరంభము బహుఓర్పు నేర్పులతో సంయమనముగా ఉండుట మంచి, నిజాయితీగల మీ స్వభావము మీ భావములు ఇతరులు సరిగా అర్థము చేసుకొనలేరు. ఆకస్మిక ఇబ్బందులు బంధుమిత్రాదులతో కలహము కొంత మనస్థాపమునకు గురి చేయును. ఆర్థికపరమైన ఇబ్బందులు వెన్నాడును. ఉద్యోగ స్థానమందు మార్పులు బదిలీలు తప్పనిసరియగును. భూగృహాది ప్రయత్నములు కొరకు చేసే ప్రయత్నములు మరింతకాలము జాప్యమగును. సంవత్సర మధ్య కాలము నుండి కొంత ఉపశమనము లభించును. కొన్ని విషయముల పరిష్కారము కొరకు ఇతరులు సహాయ సహకారము కోరవలసివచ్చును. స్వయం ఆరోగ్యముపట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరం. వ్యవహారములలో మధ్యవర్తిత్వము పనికిరాదు. అప్రయత్నముగా ధనవ్యయమగును. కొందరికి దూర ప్రాంతములకు వలస వెళ్ళవలసి వచ్చే అవకాశము కలదు. బుద్ధి చాంచల్యము హృదయ సంబంధిత భీతి కొంత ఆందోళనలకు గురిచేయును. షేరు మార్కెట్ భాగస్వామ్య వాటాలు పనికిరావు. సంవత్సరాంతమందు కొంత మెరుగైన పరిస్థితులు. ఆర్థిక స్థితులు చక్కదిద్దుటకు కుటుంబ పెద్దలు సహకరిస్తారు. కుటుంబములో శుభకార్యాలోచనలు కష్టము మీద నెరవేరును. మీ కఠినమైన మాటలతో కొన్ని సందర్భములలో ప్రమాదములు తెచ్చు అవకాశము కలదు. ఓర్పు, సహనము శ్రీరామరక్ష. వ్యాపార వాణిజ్య వర్గాల వార్కి ఆర్థిక స్థంభన, పెట్టుబడులు అధికము. భాగస్వాములతో చిక్కులు బాధించును. వ్యవసాయ వర్గాల వారికి ఎంత పంట పండించిననూ రుణబాధల వలన అవి ఏ మాత్రము సరిపడని పరిస్థితి. మరింత ఋణ సేకరణ చేయవలసి వస్తుంది. విద్యార్థులు జ్ఞాపకశక్తి పెంచుకొనవలసి యున్నది. ప్రత్యేక శ్రద్ధ అవసరం. ఉపాధ్యాయులు, న్యాయవాదులు, ఆడిటర్లు తమ తమ వృత్తిపట్ల బహు అప్రయత్తతగా వ్యవహరించాలి. డాక్టర్లు ఇంజనీర్లు సాంకేతిక నిపుణులు వృత్తిపరమైన వత్తిడి స్థాన చలనము కొరకు ప్రయత్నిస్తారు. రాజకీయ వ్యవహారములు ఇక్కట్లకు గురిజేయును. సినీ చిత్ర పరిశ్రమల వారు కళాకారులు కొంతకాలము తటస్థముగా నుండిన సంవత్సరాంతము మీకు కలిసి వచ్చును. శ్రామిక వర్గాల వార్కి వేతనవృద్ధి కుటుంబ జీవనము కొరకు అధిక శ్రమ పడవలసి వస్తుంది.

వీరు ఈ సంవత్సరము గురు, శని కేతు గ్రహశాంతులు సూర్యనమస్కారములు నమక పారాయణ, శివ, దుర్గా సహస్రనామ స్తోత్ర పారాయణ చేయుటవలన దుష్ట ఫలితములు తొలగి సత్ఫలితములను పొందగలరు. వీరికి 4, 13, 22 తేదీలు సోమ, శని వారములు యోగప్రదములు. ఆయా తేదీలు ఆయా వారములు కలసిన మరింత శుభఫలములనిచ్చును.

**ఏప్రియల్ :** ఆర్థికపరిస్థితులలో కొంతవరకు అనుకూలత, శ్రమచే కార్యసాధన, మాట పట్టు దలవలన కొన్ని విపత్కర పరిస్థితుల నెదుర్కొనుట, బంధుమిత్రులతో తరచు వివాదపూరిత సంఘటనలు, అధికార సహాయంతో ఊరట కల్గుతుంది.

**మే :** కళత్ర కుటుంబ అనారోగ్యములు, ధన వ్యయము కాల వ్యవధితో భూగృహ ప్రయత్న సాఫల్యత క్రమంగా ఋణ విమోచనములు, బంధుమిత్ర సమాదరణ, సుఖ సంతోషాదులు కల్గును. నెలాఖరున కొన్ని సవాళ్లను నెదుర్కొన వలసి వచ్చును.

**జూన్ :** సోదర కలహములు, కుటుంబ ఇబ్బందులు అధిక ధన వ్యయము ఆరోగ్య భంగము బంధుమిత్రులతో తలవొంపులు, కార్యస్థంభన, అధికారుల వలన చిక్కులు, ద్రవ్యనష్టము వినోద కార్యక్రమములలో తరచు పాల్గనుట జరుగును.

**జూలై:** అనారోగ్యము, ఋణదాతల వత్తిళ్ళు, ప్రతీ విషయంలో ఆటంకములు, ఆలోచనా సరళిలో మార్పులు, ఆందోళనలు, స్త్రీ విషయమైన ధన వ్యయము ఇబ్బందులతో దూరప్రయాణాల వలన సామాన్యమైన ఫలితములు కల్గుతాయి.

**ఆగష్టు :** ప్రమాద భరితమైన పరిస్థితులు, మానసిక చింత, అప్రయత్న ధన వ్యయము, కుటుంబ వివాదములు, స్పెక్యులేషన్ లాటరీలలో నష్టపోవుట, అపవాదులు, శ్రమ ఆందోళన కల్గిస్తాయి.

**సెప్టెంబరు:** శ్రమ ధన వ్యయంచే కార్యానుకూలత, సామాన్యమైనాదాయము, తగిన ఖర్చులు, సంఘములో అపార్థములు చేసుకొనేవారు అధికమగుట, అధికారులలో అనవసరపు చికాకులు కుటుంబములో ఘర్షణ వాతావరణము

**అక్టోబరు :** శ్రమకుతగ్గ ఫలితములు,బంధుమిత్రుల ఆదరణాభిమానము చూరగొనుట, క్రమ మైన రీతిలో వృత్తిలో ప్రోత్సాహకరమైన పరిస్థితులు, కుటుంబ సుఖసంతోషాదు లు, భూగృహ ప్రయత్నాదులలో ప్రమాదకర పరిస్థితులు ఎదురొనవలసి వచ్చును.


**నవంబరు:** పట్టుదల, శ్రమ వలన క్రమమైన అభివృద్ధి, తద్రీత్యా మానసిక ఆనందము, ఆర్థిక పరిస్థితుల్లో కొంత మెరుగుదల, భూగృహ ప్రయత్నములలో భంగపాటు, బంధుమిత్రులలో నిర్లిప్తత, అధికారపరమైన ఒత్తిళ్ళు అశాంతిని కలుగజేస్తాయి.

**డిసెంబరు:** ఆర్థికపరమైన లావాదేవీలలో సంతృప్తి, ఋణవిమోచనలు, బంధుమిత్రుల యం దాధిక్యత, సంతాన విషయంలో అధిక ఖర్చులు, అధికార అండదండలు, కార్యక్ర మాల్లో సంతృప్తికరమైన పరిస్థితి, దూరప్రయాణాల్లో అనుకూలతలు కల్గుతాయి.

**జనవరి :** అధికారపరమైన లేక పెద్దల సహాయ సంపత్తులతో అనుకూల వాతావరణ మేర్పడుట, కుటుంబ సుఖ సంతోషాదుల కొఱకు అధిక ధన వ్యయము చేయుట, శక్తికిమించిన కార్యక్రమ నిర్వహణతో ఇబ్బందుల నెదుర్కొనుట కల్గును.

**ఫిబ్రవరి :** వినోద విలాస విషయమై అధిక ఖర్చులు, స్త్రీ వివాదము, కలహాలు, ఆర్థిక పరిస్థితులలో కొంత వరకు మెరుగు అయినప్పటికిన్నీ అనవసరపు అపనిందలు, చికాకులు కల్గి మనశ్శాంతి కొరవడును. అలసత్వముతో కార్యాలస్యము కల్గును.

**మార్చి :** వృత్తిలో ప్రోత్సాహకరమైన పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులలో మెరుగుదల సంఘ గౌరవాదులు, కుటుంబ సౌఖ్యం, శుభ సంబంధ కార్యక్రమములలో పాల్గనుట, కార్యదీక్ష, పట్టుదల మీద అభివృద్ధికి దోహదం చేస్తాయి.



# మీనరాశి

**ఆదాయం : 11** **రాజపూజ్యం: 2**
**వ్యయం : 5** **అవమానం : 4**
**(పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర 1,2,3,4 రేవతి 1,2,3,4 పాదముల వరకు)**

ఈ రాశి వారికి మే 1 వరకు గురుడు ద్వితీయ స్థానమున రజితమూర్తి తదాది తృతీయ స్థానమందు సువర్ణమూర్తి. ఈ సంవత్సర మంతయూ శని ద్వాదశ స్థానమున రజితమూర్తి మరియు ఈ సంవత్సరమంతయూ రాహువు జన్మస్థానమున కేతువు సప్తమ స్థానమున తామ్రమూర్తులుగా నుండెదరు.

ఈ రాశి వార్కి మిశ్రమ ఫలితాలు కలుగుతాయి. నిత్యం ఏదో ఒక వ్యాపకం వాటిపై అధిక ఆలోచనలు చేస్తారు. వాటి అమలుకు అహరహం కృషిచేస్తారు. దుడుకైన మనస్సుతో భీతి చెందుదురు. సున్నిత మనస్కులుగా నుంటారు. సంవత్సర ప్రారంభములో సంతృప్తి కరమైన ఆదాయం వుంటుంది. వెనువెంటనే భారీ ఖర్చులకు వెనుకాడరు. ఉద్యోగాదులలో మార్పు చేర్పులు, స్థాన చలనములు కల్గుతాయి. ఘర్షణ వైఖరి కాకుండా ఓర్పుతో సానుకూల దృక్పథముతో ఉంటే మంచిది. మీ సోదరులు సత్సంబంధాలు వారి ఉన్నతి మీకు సహాయపడగల స్థితి ఉంటుంది. భార్యా పుత్రులతో విభేదాలు కొంత బాధిస్తుంది. సంతానము వారి యొక్క అభివృద్ధి కొరకు శుభకార్యాదుల కొరకు తీవ్ర కృషి చేస్తారు. సంవత్సర మధ్యభాగము దాటిన తర్వాత కొంత సానుకూలపడును. షేర్ మార్కెట్, వ్యాపార వాటాల పెట్టుబడులు వృద్ధి చెందును. ఉదర, జీర్ణ సంబంధ అనారోగ్యములపట్ల అప్రమత్తముగా నుండాలి. వ్యాపార వాణిజ్య వర్గాల వారు వ్యాపార విస్తరణ భాగస్వాముల కొరకు వెతుకులాట జరుగును. వ్యవసాయ వర్గాల వార్కి మొదటి పంట కొంత ఆశాజనకముగా నుండును. విద్యార్థులు ఏకాగ్రత జ్ఞాపకశక్తి నిలుపు కోవలసి యుండును. స్నేహితులు మరియు క్రొత్త వారితో జాగ్రత్తగా వ్యవహరించాలి. డాక్టర్లు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు తరచూ దూర ప్రయాణములు చేయవలసి వస్తుంది. వృత్తిరీత్యా అప్రమత్తత అవసరం. ఉపాధ్యాయులు, న్యాయవాదులు మరియు ఆడిటర్లు ఎంత పని చేసినా వారి గుర్తింపు తక్కువ, శ్రమ ఎక్కువగా అనిపిస్తుంది. రాజకీయ వ్యవహారాదులలో తక్కువ కాలంలో ఎక్కువగా గుర్తింపు లభిస్తుంది. అదుపులేని ధనవ్యయము కనిపిస్తుంది. అంతిమంగా విజయము మరియు లాభదాయకము సంతృప్తినిచ్చును.

సినీ చిత్ర పరిశ్రమల వార్కి చిన్న తరహా స్వల్పకాలికమైన ప్రాజెక్టులు లాభదాయకము. శ్రామిక వర్గాల వార్కి వత్తిడితో కూడిన కుటుంబ జీవనము ప్రతీ సందర్భము మీకు క్షణమొక యుగముగా కన్పించును. వేతన లాభములుంటాయి.

వీరు ఈ సంవత్సరము గురు, శని, రాహు, కేతు గ్రహ శాంతులు జరిపించుట, నమక పారాయణ, శని గ్రహ, శివ, లలితా సహస్రనామ స్తోత్ర పారాయణములు చేయుట, సుందరాకాండ పారాయణ, సూర్య నమస్కారములు జరుపుట వలన దుష్ట ఫలితములు తగ్గి మంచి ఫలితములు పొందగలరు. వీరు 2, 11, 20, 29 తేదీలు, గురు, సోమ వారములు యోగప్రదములు. ఆయా వారములతో ఆయా తేదీలు కలసినచో మరింత అనుకూల ఫలితములు కల్గును.

**ఏప్రియల్ :** పట్టుదలతో వ్యవహరించి అధిక ధన వ్యయముతో కార్యసాధన చేయుదురు. బంధుమిత్రులు నెల ఉత్తరార్ధములో ఇబ్బందులు పెడతారు. వృత్తిలో నెలాఖరున చికాకులు, శ్రమ పడవలసి వస్తుంది. అధికారులతో జాగ్రత్త అవసరం.

**మే :** నిరంతర శ్రమ, చికాకులు వివాదములు బాధిస్తాయి. అధికార సహవాసంచే అధిక ధన వ్యయము కల్గుతుంది. పూర్వ పరిచయములు అనుకూలించవు. కళత్ర కుటుంబ అనారోగ్యములు కల్గుతాయి.

**జూన్ :** నెల మొదటి సగభాగం అధికార అనుకూలతలు సుఖ సంతోషాదులు, కార్యానుకూలతలు కల్గి నెల రెండవ భాగంలో తరచు అన్ని విషయములలో అప్రమత్తత అవసరం. అధిక ధనవ్యయము, కలహములు, కార్య విలంబములు కల్గుతాయి.

**జూలై :** శారీరక కుటుంబ అనారోగ్యములు, బంధుమిత్ర వైరం, కుటుంబ కలహం, అధికార అండదండలతో కార్యానుకూలత, వ్యవహారములందు అనుకూలత, వృత్తిలో మాంద్యం, భూగృహ ప్రయత్నములకు అవరోధములు కల్గును.

**ఆగష్టు :** స్త్రీ కలహం, చెడు సహవాసం, అధిక ధన వ్యయము, కుటుంబ ప్రమాద హేతువులు కాగలవు. బంధుమిత్రుల ఈసడింపులు, తలవని తలంపుగా ఋణదాతల వత్తిడి శత్రువుల వలన ఇబ్బందులు, అధికార చికాకులు కల్గును.

**సెప్టెంబరు:** భూ గృహాది నూతన ప్రయత్నముల వలన ఇబ్బందులు, వ్యవహారాదులలో తలవంపులు, అధిక ధనవ్యయము, కుటుంబ సహాయ సహకారాలు, సంఘ గౌరవాదులకు కొన్ని అవరోధములు ఏర్పడతాయి.

**అక్టోబర్ :** మానసిక శారీరకశ్రమ, ధన వ్యయము, స్థానచలనం, అధికార వేధింపులు, పట్టుదల వలన ఇబ్బందులు, కుటుంబ వివాదములు కల్గును. ప్రతి విషయంలో పట్టు విడుపు ధోరణి ఉండుట మేలు, పరుల వ్యవహారాలపట్ల పరద్రవ్య సేకరణలో జాగ్రత్త అవసరం.

**నవంబరు:** కళత్ర సౌఖ్యం, మైత్రీలాభం, అధికార సహవాసంతో వృత్తిలో అనుకూలత, కార్యసాధన, విలాసవస్తు సేకరణ, కీర్తి ప్రతిష్ఠలు, సన్మానములు, తీర్థయాత్రలు, దైవచింతన ఆరోగ్యం కుదుటపడును.

**డిశంబరు:** కుటుంబ సుఖ సంతోషాదులు, బంధుమిత్రుల సమాగమము - వినోద విలాస కార్యక్రమాలలో పాల్గనుట, దైవ చింతన, పుణ్యక్షేత్ర సందర్శనము - వృత్తి ఉద్యోగాదులలో సామాన్యమైన పరిస్థితులు ఉంటాయి.

**జనవరి :** నూతన ప్రయత్నాల్లో చురుకుదనం, వృత్తిలో ప్రోత్సాహకరమైన పరిస్థితులు, మంచిఆదాయం, బంధుమిత్రుల వలన సుఖ సంతోషాదులు, అధికార సహాయంతో కార్యానుకూలత, కుటుంబపరమైన శుభ సంబంధ కార్యములు జరుగును.

**ఫిబ్రవరి :** అధికార ప్రాపకంతో వృత్తిలో మానసికోత్సాహమును పెంపొందింపజేస్తాయి. వినోద విలాస కార్యక్రమాల పట్ల ఆసక్తి, నూతన వస్తు సేకరణ, మిత్ర సహాయం, భూ గృహ ప్రయత్నములు అనుకూలించును.

**మార్చి :** సంపూర్ణమైన ఆదాయం, తగిన ఖర్చులు, నూతన ప్రయత్నములకు ఆటంక ములు కాగలవు-ఆత్మస్థైర్యం సుఖసంతోషాదులకు అవధులుండవు. నిరం తర శ్రమలో ఏ విధమైన మార్పులుండవు. అధికారుల సహాయ కార్యానుకూలత కల్గును.